నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం
20 మార్చి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# మునియ్య హత్యకు కారకులను శిక్షించాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి లేఖ రాసిన తెదేపా సీనియర్ నేత ఎం.ఏ.షరీఫ్**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ప్రకాశం జిల్లా, గడికోటకు చెందిన మునియ్యపై దాడి చేసి హత్య చేసిన ఘటనపై షరీఫ్ లేఖ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి లేఖ రాశారు. మునియ్యపై స్థానిక వైసీపీ నాయకులు సోమవారం అతి దారుణంగా దాడి చేసిన విషయాన్ని అందులో పేర్కొన్నారు. మునియ్య తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడనే కారణంతోనే దాడికి పాల్పడ్డారని, తీవ్రంగా గాయపడిన ఆయనకు గిద్దలూరులో ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించినట్టు వెల్లడించారు. కిమ్స్‌లో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మునియ్య మరణించారని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తరువాత తెదేపా సానుభూతిపరులపై వైకాపా దాడులు పేట్రేగిపోయాయి. యని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతలు, సానుభూతిపరులపై దాడులు చేస్తున్న వారిని ఉక్కు పాదంతో అణచివేయకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం సాధ్యం కాదని, హత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



12 లో...

## 'ప్రజాగళం' సభలో భద్రతా వైఫల్యం

**బాధ్యులపై, పోలీసు ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలి**

**తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ డిమాండ్**



## పోలీసుల చోద్యంపై ఎన్నికల కమిషన్ విచారణ చేపట్టాలి: ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

వివరాలు 6లో

## వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో తెదేపాలోకి పెరుగుతున్న చేరికలు




4 లో...

# 'ప్రజాగళం' భద్రతా వైఫల్యంపై విచారణ చేపట్టాలి

**పోలీసు ఉన్నతాధికారులపై నిర్లక్ష్యంపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణ చర్యలు తీసుకోవాలి**

**దర్శి టిడిపి ఇన్‌చార్జ్ గోరంట్ల రవికుమార్ డిమాండ్**

దర్శి, మేజర్‌న్యూస్ : దేశ ప్రధాని నరేంద్రమోడీ హాజరైన చిలకలూరిపేట బొప్పూడి 'ప్రజా గళం' సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గోరంట్ల రవికుమార్, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రకటన ద్వారా పోలీసుల వైఫల్యంపై ధ్వజమెత్తారు. లక్షలాది మంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూస్తుండడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. బిజెపి టిడిపి జనసేన తొలి ఎన్డీఏ సభ నభూతో న భవిష్యతి అనేలా మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేశారని, పోలీసుల తీరుతో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడిందని, కిలోమీటర్ల మేర



ఏర్పడిన ట్రాఫిక్ జాం వలన వేలాదిమంది అభిమానులు సభకు రాలేకపోయారని గోరంట్ల రవికుమార్ తెలిపారు. ఏపీ ప్రజల కష్టాలు తనకు తెలుసని, వచ్చే ఐదేళ్లు ఎంతో కీలకమైన వని, ఏపీ ప్రజలకు అండగా ఉంటానని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పడం సంతోషదాయకం అన్నారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, అవినీతి దోపిడీలో అధికార వైసిపి నేతలు పోటీ పడ్డారని సభ

మిగతా 3లో

# 50 రోజులు కష్టపడి పని చేయండి

**బూత్ స్థాయిలో ప్రతి ఓటర్‌ను కలవండి - గెలుపే లక్ష్యంగా బూత్ ఇన్‌చార్జ్‌లు, నేతలు పని చేయాలి**

**ఒంగోలు తెలుగుదేశం నగర కమిటీ సభ్యులకు దామచర్ల దిశా నిర్ధేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: వచ్చే 50 రోజులు కష్టపడి పని చేయండి, టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని మాజీ శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని పార్టీ కార్యాలయంలోకి ఒంగోలు నగర కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ రానున్న 50 రోజులు ప్రతీ ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. బూత్ స్థాయిలోకి వెళ్లి ప్రతీ ఓటరును కలిసి మాట్లాడాలని దిశా నిర్ధేశం చేశారు. మీకు ఇచ్చిన బూత్‌లో మెజార్టీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలన్నారు. ఆ బూత్ పరిధిలో బూత్ ఇన్‌చార్జ్, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు, డివిజన్ ప్రెసిడెంట్‌లతో సమన్వయం చేసుకుంటూ ముందుకు పోవాలన్నారు.



బూత్ పరిధిలో పూర్తి వివరాలతో ఓటర్ల వివరాలు కులాల వారీగా, ప్రాంతాలవారీగా పూర్తిగా అవగాహన ఉండేవిధంగా పని చేయాలన్నారు. బూత్ పరిధిలో మీకు ఏటువంటి సమస్య వచ్చినా మీరు నా దృష్టికి తీసుకురాండని సూచించారు. మీ బూత్ పరిధిలో పెద్ద పెద్ద కుటుంబాలను కలవడం, వారితో మాట్లాడటం, న్యూట్రల్ సభ్యులును కలవడం, ఎవరైనా వైసీపీ గాని టీడీపీ గాని అసంతృప్తులు పిలుచుకొని మాట్లాడాలి. మీ బూత్ పరిధిలో మెజారిటీ తీసుకురావడం కోసం కృషి చేయండి, ఈ 50 రోజులు మీరు ప్రతి రోజు బూత్‌లోకి వెళ్ళండి, ప్రతీ రోజు 50 కుటుంబాలు లెక్కన టార్గెట్ పెట్టుకొని అందరితో మాట్లాడే విధంగా ప్రణాళికలు పెట్టుకోండి, ఒక కుటుంబాన్ని ఈ 50 రోజుల్లో మూడు నుంచి ఐదు సార్లు కలిసే విధంగా ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొఠారి నాగేశ్వరావు, బొల్లినేని వాసుకృష్ణ, పల్లపోతు దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# 12న ఈవిఎంల తొలి విడత ర్యాండమైజేషన్ చేపట్టాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈ.వి.ఎం.) మొదటి విడత ర్యాండమైజేషన్ ఏప్రిల్ 12న ఎన్నికల పరిశీలకుని పర్యవేక్షణలో నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సి.ఈ.ఓ) ముఖేష్‌కుమార్‌మీనా చెప్పారు. మంగళవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం

మిగతా 3లో



## వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరిక



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం, పాత కర్ల పాలెం పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు 15 వా ర్డు బుర్ల లీలావతి పంచాయతీ బోర్డు మెంబర్ గారి భర్త బుర్లా వీరయ్య , షేక్ బుడే సాహేబ్, పఠాన్ నూరుల్లా ఖాన్, అబ్దుల్ గఫూర్ లు తెలుగుదేశం పార్టీ నాయకులు పఠాన్ అహ్మద్ భాషా, పఠాన్ ఖాజాల ఆధ్వర్యంలో బాప ట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపీ పార్టీ ల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు.

## సాగుతూనే ఉన్న సర్వే తెదేపా ఎంపీ అభ్యర్థిత్వంపై

బాపట్ల,మేజర్‌న్యూస్: తెదేపా బాపట్ల లోక్సభ నియో జకవర్గ అభ్యర్థిగా ఆ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు పేరు మీద అధినేత చంద్రబాబు నియోజ కవర్గంలో అవి. సర్వే చేయించారు ఆదివారం. టి కృష్ణ ప్రసాద్ పేరు మీద సోమవారం సర్వే చేయించారు. ఐ వి ఆర్ ఎస్ సర్వే ఫోన్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేస్తు న్నారు బాపట్ల తెదేపా ఎంపీ అభ్యర్థిగా వారి పేరు తెలుపు తూ ఆమోదం అయితే ఒకటి నొక్కండి వద్దనుకుంటే నోట నొక్కండి అంటూ ఓటర్లకు రెండు రోజులు ఫోన్లు వచ్చాయి. బాపట్ల ఎంపీ తెదేపా టికెట్ కోసం ఉండవల్లి శ్రీదేవి, సీఐ అద్దేపల్లి గణపతి, సవరపు ప్రసాద్ బాబు, ఎంఎస్ రాజు తో పాటు టి కృష్ణ ప్రసాద్ పోటీ పడుతు న్నారు. అభ్యర్థి ఎవరనేది ఖరారు కాక బాపట్ల పార్లమెంట్ స్థానం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థులు తోపాటు ప్రజ లు ఎదురుచూస్తు న్నారు. అభ్యర్థి ఎవరనేది ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెదేపా వర్గాలు అంటున్నాయి.

## ఎలక్షన్ కోడ్ ను బేకాతర్ చేస్తున్న వైద్య శాఖ సిబ్బంది



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల దంత వైద్య నిపుణుల ఓపి విభాగము నందు జగన్ హన్ రెడ్డి ముఖచిత్రంతో ఆరోగ్య చిట్కాల వాల్ పోస్టర్ దర్శనమిస్తున్నాయి. దంత వైద్య నిపుణుడికి ఉన్న అభిమానమో ఎలక్షన్ కోడ్ అంటే లెక్క లేదో తెలియదు కానీ దంత వైద్యుడి గదిలో జగన్మోహన్ రెడ్డి చిత్రపటం కనిపించడం రోగులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది.ఎలక్షన్ కోడ్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు వర్తించదా అని రోగులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యప్తంగా అధికార యంత్రాంగం వివిధ రాజకీయ పార్టీల నాయకుల చిత్రాలను బ్యానర్లను తొలగించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే వివిధ ధ్రువీకరణ పత్రాలపై ఉన్న ముఖ్యమంత్రి జగన్ చిత్రాలను కూడా ప్రభుత్వం తొలగించింది. ఏరియా వైద్యశాలలో ఉన్న ముఖ్యమంత్రి చిత్రపటాలను తొలగించకపోవడం ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది.

## ఏమరుపాటు కాదు ముమ్మాటికి నిర్లక్ష్యం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం 7వ వార్డు రైలు పేట డాక్టర్ వైయస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం నందు రాజశేఖర్ రెడ్డి జగన్ మోహన్ రెడ్డి ఫోటోలు ఉన్న బోర్డు తొలగించకపోవడంతో ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు దారితీస్తుందన్న ఆలోచన కూడా లేదు స్వామి భక్తి చూపి స్తూ ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ ఆదేశాలను తుంగ లో తొక్కుతూ నిర్లక్ష్యం చూపుతున్నారని ప్రజలు వాపోతు న్నారు.భారతదేశమంతటా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ మార్చి 16 నుండి అమల్లో ఉన్న లెక్కచేయని వైనం.

# వాలంటీర్లు,అంగన్వాడీలు,ఆశా వర్కర్లు అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గొద్దు

### -తూనుగుంట్ల సాయిబాబా విజ్ఞప్తి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ప్రజాధనాన్ని వేతనాలుగా పొందుతూ,ప్రజా సేవకులుగా పనిచేస్తున్న గ్రామ వాలంటీర్లు, అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా వర్కర్లు అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు,వారు చూపే ప్రలోభాలకు తలొగ్గి పని చేయొద్దని,ఎన్నికల కమిషన్ నియ మావళిని పాటిస్తూ తమ విధులను నిర్వ హించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా విజ్ఞప్తి చేశారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక పెద్ద చదువులు చదివిన నిరుద్యోగ యువత కూడా కేవలం రూ 5 వేలు కనీస వేతనంతో గ్రామ వాలంటీర్లుగా పనిచేస్తూ,తమ విలువైన జీవితాన్ని ఐదు సంవత్సరాల పాటు వృధా చేసుకుని, మంచి భవిష్యత్తు లభిస్తుందేమో నన్న చిన్నపాటి ఆశతో అధికార పార్టీ ప్రభుత్వానికి అండదండలు అందించి గ్రామ వాలంటీర్లు నష్టపోయారని,ఈ విషయాన్ని గ్రామ వాలంటీర్లు మరచి పోవద్దని సాయిబాబా అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన దరిమిలా వాలంటరీ వ్యవస్థను మెరుగైన పద్ధతిలో తీర్చిదిద్దుతానని, మంచి వేతనాలు అందిస్తానన్న చంద్ర బాబు నాయుడు వాగ్దానం వాలంటీర్లు మరువద్దని ఈ సందర్భంగా సాయిబాబా గుర్తు చేశారు. రానున్న ఎన్నికలలో అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు,ఆశలకు తలొగ్గి వాలంటీర్లు పనిచేయవద్దని,ఆ పార్టీ తరపున ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనే వాలంటీర్లను గుర్తించి,వారి ప్రచార కార్యక్రమ ఫోటోలను తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి పంపవలసిందిగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా సాయి బాబా సూచించారు, వారి ఫోటోలను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించి చర్యల కొరకు ఫిర్యాదు చేయనున్నట్లు సాయి బాబా తెలిపారు. ఈ సందర్భంగా సాయి బాబా మాట్లాడుతూ రాష్ట్రంలోని అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు, ఆశా వర్కర్లకు జీతాలు పెంచుతానని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి,ఆ హామీలను తుంగలో తొక్కటమే కాకుండా, న్యాయమైన సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సమ్మె చేస్తున్న అంగన్వాడీ,ఆశా వర్కర్లను నిర్బంధ చర్యలకు గురి చేస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తమను ఇబ్బంది పెట్టినటువంటి విషయాలను అంగన్వాడి కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు మరచిపోవద్దని,ఆపార్టీ ప్రచార కార్యక్రమాలలో అంగన్వాడి ఆశా కార్యకర్తలు పాల్గొనవద్దని సాయిబాబా విజ్ఞప్తి చేశారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కనపర్తి సుందర్రావు, బట్టు మల్లికార్జున రావు,యర్రంశెట్టి కరుణ,డొక్కు శ్రీనివాసరావు,ఆదిన బసవపున్నయ్య,వేల్పూరి నాగేశ్వ రరావు, యడ్ల జయశీలరావు, కంభం సుధీర్, కొన్నిపాటి లోకానంద్, మండ్రు శ్రీనివాస రావు,గండికోట రామకృష్ణ,గుర్రం బాబు, కొమరాబత్తిన వెంకయ్య,షేక్ ఇబ్రహీం బేగ్,సయ్యద్ కలాం,ఆలేటి శ్రీనివాస రావు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

# ప్రశాంతంగ రెండవ రోజు పది పరీక్షలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షల లో భాగంగా భట్టిప్రోలు మండల పరిధిలో ని ఐదు పరీక్ష కేంద్రాల లో పరీక్షలు ప్రశాంతంగ మంగళవారం రెండవ రోజు జరిగాయని మండల విద్యాశాఖ అధికారి పులి లాజరు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు పరీక్షా కేంద్రాలలో 717 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 699 మంది మాత్రమే పరీక్షల లో పాల్గొన్నారన్నారు.18 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు. భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో 194 మందికి193 మంది,వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 116 మందికి గాను115 మంది,పెదపులివరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 121 మందికి 121మంది,ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 83 మందికి 83 మంది, కార్మూరు-పల్లికోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 203 మందికి గాను 187 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలకు హాజరైనట్లు ఎంఈఓ లాజర్ తెలిపారు. సప్లమెంటరీ పరీక్షలకు ఐదు సెంటర్లలో 61 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 5 ఐదుగురు విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు 56 మంది గైరుహాజలైనట్లు ఎం ఈ ఓ తెలిపారు.ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఐదు సెంటర్లలో ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.భట్టిప్రోలు ఎస్ ఐ కాసుల శ్రీనివాసరావు తన సిబ్బందితో పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆనంద్ బాబు గెలుపు కోసం ప్రచారం చేస్తున్న టీడీపీ పార్టీ నాయకులు



కొల్లూరు, మేజర్‌న్యూస్: పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి వేమూరు నియోజవర్గ టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి నక్క ఆనంద్ బాబు గెలుపు కోసం కొల్లూరు మండల పరిధిలోని కిష్కిందపాలెం గ్రామంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటా తిరిగి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ సైకిల్ గుర్తుకు ఓటేసి ఆనంద్ బాబుని గెలిపించాలంటూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ముమ్మానేని వెంకట సుబ్బయ్య, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కన గాల మధుసూదన్ ప్రసాద్, కొల్లూరు మండలపరిధిలోని గ్రామ నాయకులు మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు సరికాదు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత భారతీయ జనతా పార్టీ మీద శ్రుతి మించిన వ్యాఖ్యలు సోషల్ మీడియా వేదికగా చట్టవిరుద్ధంగా పోస్ట్ చేయడం (అల్లూరి స్వామీ తిమ్మాపురం) మీద స్థానిక పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం యివ్వడం జరిగింది. ఈ వ్యాఖ్యల మీద వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షులు రమణ, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ కాసులు, పట్టణ జనరల్ సెక్రెటరీ మునగ నూరి రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

# విత్తనంలో విశ్వం పుస్తకం ఆవిష్కరించిన డా. జయప్రకాష్ నారాయణ



బాపట్ల, మేజర్‌న్యూస్:ప్రతి విద్యార్థి తమ మస్తిష్కాలకు పదును పెట్టాలని, చిత్తశుద్ధి, దూరదృష్టితో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే చిన్న గ్రామాల్లో కూడా వ్యవసాయం చేసుకుంటూ అభివృద్ధి సాధించవచ్చని లోక్ సత్తా వ్యవస్థాపకులు డా. జయప్రకాష్ నారాయణ్ అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరిగిన కళాశాల పూర్వ విద్యార్థి కన్నెగంటి పాపారావు ఆటో బయోగ్రఫీ విత్తనంలో విశ్వం పుస్తకావిష్కరణ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విద్యార్థులు సంపద సృష్టికి శ్రమించాలని, హేతుబద్ధమైన పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయాలనీ, సమాజానికి అవసరమైన వస్తువులు, సేవల సృష్టిని సాధిచడం ద్వారా వ్యవసాయాన్ని ఆదాయ వనరుగా పెంపొందింపజేయాలన్నారు.అందుకు కన్నెగంటి పాపారావు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వ్యవసాయ విద్యను అభ్యసించినప్పటికీ, ప్రభుత్వ ఉద్యోగాన్ని కాదని స్వయంగా వ్యవసాయాన్ని చేపట్టి వరలక్ష్మి అను బిటి కాటన్ పత్తి వంగడాన్ని సృష్టించి పత్తి రైతుల జీవితాలకు కొత్త వెలుగును ప్రసాదించిన పాపారావు కొన్ని కోట్ల ఎకరాలకు పత్తిని విస్తరించి సంపద సృష్టించి చరితార్థులయ్యారన్నారు. వ్యక్తికంటే వ్యక్తి ఆదర్శాలు, ఔన్నత్యం ముఖ్యమని, తాను సంపాదించుకోవడమేకాక తన సాటి రైతులకు కూడా వ్యవసాయ సంపద పట్ల అవగాహన కల్పించారన్నారు. సభకు అధ్యక్షత వహించిన వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక వ్యక్తి తన చుట్టూ ఉన్న సమాజాన్ని ఏవిధంగా ప్రభావితం చేయగలరో పాపారావు జీవితమే నిదర్శనమన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక విజయాలు సాధించిన పాపారావు జీవిత చరిత్ర వ్యవసాయ విద్యార్థులకు ఒక మార్గదర్శి వంటిదన్నారు. రైతుగా, సామాజిక కార్యకర్తగా,సంఘ శ్రేయోభిలాషిగా ఉన్నతాదర్శాలతో జీవించిన పాపారావు జీవిత చరిత్రను వ్యవసాయ విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని వ్యవ సాయ ఉన్నతికి పాటుపడాలన్నారు. ఈ పుస్తకావి ష్కరణ సభను గోరంట్ల శాంతారామ్ ప్రారంభించారు. విశ్రాంత డి.జి., ఏ.పి.పి.ఎస్.సి. మాజీ చైర్మన్ వి.అప్పారావు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వర రావు, పుస్తక రచయిత్రి అరుణ పప్పు తదితరులు ప్రసంగించగా విశ్రాంత ఐ.పి.ఓ.ఎస్. కన్నె గంటి సంధ్యారాణి వందన సమర్పణ చేశారు. అనం తరం అతిథులను ఘనంగా సత్కరించారు. ఆలమ్ని అగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్స్ ట్రస్ట్ ఫర్ కాలేజ్ డెవలప్మెంట్ మరియు కన్నెగంటి కుటుంబ సభ్యులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రాణాధార్ ఫౌండేషన్ డైరెక్టర్ డా.పుండరీకాక్షుడు, కళాశాల బోధన, బోధ నేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా మేనిఫెస్టో విడుదల చేసిన ఐద్వా నేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మహిళా సమస్యల పరిష్కారం పట్ల తమ విధానం ప్రకటించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. తెలంగాణ పోరాట యోధురాలు, మహిళా ఉద్యమ నేత మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సభను స్థానిక సత్యనారాయణపురంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సనాతన సాంప్రదాయాలకు కట్టుబడి ఇంటి నుండి బయటకు రాలేని స్థితిలో ఆయుధాలు పట్టి, సాయుధ పోరాటంలో నిలిచిన వీరమాత మల్లు స్వరాజ్యం అని అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టి, గ్రామీణ పేదలు, రైతు కూలీల హక్కుల కోసం సాయుధ పోరాటంలో నిలిచారని, ఫలితంగా లక్షలాది ఎకరాల భూములు పేదలకు దక్కాయని తెలిపారు. రైతు కూలీ ఉద్యమాలే కాక ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్లో మహిళా ఉద్యమ నిర్మాణంలో మల్లు స్వరాజ్యం ప్రముఖ పాత్ర పోషించిందని తెలిపారు. ఆమె వర్ధంతి సందర్భంగా మహిళా సమస్యలపై ఒక మేనిఫెస్టోను ఐద్వా విడుదల చేస్తున్నదన్నారు. ఆ మేనిఫెస్టోను అన్ని రాజకీయ పార్టీలు చర్చించి మహిళా సమస్యల పట్ల తమ విధానం ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో ఉన్న వివరాలను ఆమె తెలుపుతూ అత్యాచార నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా 90 రోజుల్లో విచారణ జరిపి కఠిన శిక్షలు విధించాలని పెరిగిన కేసులకు అనుగుణంగా కోర్టుల సంఖ్య పెంచాలని కోరారు. మహిళల భద్రత, రక్షణ లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మీడియా మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలి. మహిళలకు విద్య, ఆరోగ్యం, రక్షణ, రవాణా, ఉపాధి భద్రత కల్పించేందుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సమానత, శాస్త్రీయత పునాదిగా విద్యా విధానాన్ని రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి అనేక అంశాలు మేనిఫెస్టోలో ఉన్నాయని, రానున్న ఎన్నికల్లో దీనిపై చర్చ చేస్తామని, వీటి సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలపై ఒత్తిడి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐద్వా నాయకులు జి. కళ్యాణి అధ్యక్షత వహించారు. ముందుగా మల్లు స్వరాజ్యం చిత్రపటానికి ఐద్వా నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మిపూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు పి. పద్మ, కె.కమల పి. నాగమణి, ఎం. ఉషారాణి కె. కోటేశ్వరమ్మ, ఎన్. హరిణి, వి. విజయలక్ష్మి, పి. భారతి, ఏ. సత్యవతి, పి. సుజాత పాల్గొన్నారు.

# హోటల్స్ ఆకస్మిక తనిఖీ

## ఎనిమిది సిలెండర్స్ సీజ్ : కేసు నమోదు

## జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.ఉధయ భాస్కర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు మంగళవారం ఒంగోలు నగరంలోని శివాలయం సెంటర్ లో ఒక ఫ్రూట్ స్టాల్, ఒక హెూటల్ లో ఆకస్మిక తనికి చేసి 8 డొమస్టిక్ ( ఇంట్లో వాడే సిలెండర్ )గ్యాస్ సిలెండర్ లు సీజ్ చేసి 6ఏ కేస్ బుక్ చేయడం జరిగిందని జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.ఉధయభాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా హెూటల్స్‌లో గానీ ఎక్కడైనా గానీ డొమస్టిక్ సిలెండర్ లు వాడితే కఠిన చర్య తీసుకోవడం జరుగుతుంది అని, వ్యాపార సంస్థలో కమర్షియల్ సిలెండర్ లు మాత్రమే వాడుకోవాలని సూచించారు. నగరంలోని అన్ని గ్యాస్ ఏజెన్సీలవారు ఎన్ని కమర్షియల్ కనెక్షన్లు కావాలన్నా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ కమర్షియల్ సిలిండర్ పైన సబ్సిడీ ఉండదు. హెూటల్స్ గాని తినుబండారాల దుకాణాలు గానీ బజ్జీ పాన్ పూరి బండలు గాని చికెన్ సెంటర్లు గానీ వెల్డింగ్ సెంటర్లు గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ గృహ అవసర సిలిండర్లు వాడుకోవటం సహించం. తీవ్రమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.జిల్లా పౌరసరఫరాల అధికారి వెంట ఒంగోలు ఫుడ్ ఇన్స్పెక్టర్ పూతకోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరిన గురుమూర్తి

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దద్దాల



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎలుకవారిపల్లి గ్రామానికి చెందిన గురుమూర్తి ఇటీవల వైసీపీని వీడి టిడిపిలో చేరారు. మంగళవారం తిరిగి కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ఇంట్లో తిరిగి వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి దద్దాల నారాయణ యాదవ్ పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు పార్టీని వీడిన వారు అందరూ వైసీపీలోకి తిరిగి రావాలని జగనన్న సంక్షేమ పాలనను కొనసాగింపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పార్టీ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పటల్స్‌లో డేటాను నమోదు చేయించుకోవాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్‌లు, డయాగ్నోస్టిక్స్ సెంటర్స్ కేంద్రాలు, వైద్యులు, స్టాఫ్ నర్సుల వివరాలను ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా తప్పనిసరిగా అందరూ వారి వ్యక్తి గత, విద్యార్హతలు, కౌన్సిల్ వివరాలను నమోదు చేయించుకోవాలని డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తెలియజేశారు. రిజిస్ట్రేషన్ చేయించుకోని యెడలపై సెంటర్ల క్రొత్త రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్ నిలిపివేయబడతాయని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి తెలియచేశారు.

# వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించండి : కల్పనా రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కేపి నాగా ర్జునరెడ్డి గిద్దలూరు నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులోని చాకలి వీధి, చిన్న పోస్ట్ ఆఫీస్ వీధి, సత్యనారాయణ నగర్, సాయి విక్రమ్ కాలేజ్, మెప్మా ఆఫీస్ ఏరియాలలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేపి నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి, కేపి నాగార్జునరెడ్డి అక్క పద్మావతి ప్రతి ఇంటింటికి తిరిగి కేపి నాగార్జునరెడ్డికి మద్దతు తెలియజేసి మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుకు వేసి, వేయించి భారీ మెజార్టీతో ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెరిసే చర్మ సౌందర్యం కోసం డార్క్ చాక్లెట్లు తినండి

డార్క్ చాక్లెట్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అంతేకా కుండా చర్మ సౌందర్యానికి కూడా డార్క్ చాక్లెట్ సూపర్‌గా పనిచేస్తుంది. మెరిసే, మృదువైన చర్మం కోరుకునే వారు తప్పకుండా డార్క్ చాక్లెట్లు తీసుకోవాలి.అలాగే డార్క్ చాక్లెట్లు దంతాలకు మేలు చేస్తాయి. చాక్లెట్లలోని టానిన్లు దంతాలను త్వరగా పాచి పట్టనీయవు. చాక్లెట్లు తింటే పళ్లు పుచ్చిపోతా యనేది కేవలం అపోహ మాత్రమే. యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండే డార్క్ చాక్లెట్లు తింటే అధిక రక్తపోటును దూరం చేస్తుంది. మానసిక ఉద్వేగాలను దూరం చేస్తుంది. చాక్లెట్ల వినియోగంతో రక్తంలోని ట్రైగ్లిజరైడ్స్ అదుపులో ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ పెరిగి హృదయ సంబంధిత వ్యాధులు దరిచేరవు. రోజూ ఒకటి లేదా రెండు డార్క్ చాక్లెట్లను తింటే లోబీపీ దరిజేరదు. డార్క్ చాక్లెట్లలో ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, పీచు పుష్కలంగా వున్నాయి. అందుచేత రోజూ 30గ్రాములకు మించకుండా డార్క్ చాక్లెట్ తినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# 'ప్రజాగళం' భద్రతా వైఫల్యంపై విచారణ చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి** ద్వారా గౌరవ ప్రధాని స్పష్టం చేశారన్నారు. ఏపీ ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరిపేట సభ ద్వారా తెలుస్తుందని. ఈ అరాచక పాలనకు అంతం పలుకుదామని ప్రధాని పిలుపునిచ్చారన్నారు. ఆరోగ్యశ్రీ సహా అనేక పథకాలకు కేంద్రం నిధులుస్తున్నా ఏపీ ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటూ అంతా తామే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటుందని ప్రధాని చెప్పింది నూటికి నూరుపాళ్లు నిజం అని దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. లక్షలాది మంది ప్రజలు హాజరైన సభకు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అవుతుంటే పోలీసులు ఇచ్చే భద్రత ఇదేనా అంటూ మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ధ్వజమెత్తారు. స్వయంగా దేశ ప్రధాని హాజరైన సభవైపు జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా...? అంటూ గోరంట్ల రవికుమార్ మండిపడ్డారు. పోల్స్ ఎక్కిన వారు దిగాలని, వారిని స్థానిక పోలీసులు నియంత్రించాలని స్వయంగా దేశ ప్రధాని చెప్పారంటే పోలీసులు వైఖరి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రధాని సభలో క్రౌడ్ మేనేజ్మెంట్‌కు అధికారులను ఏర్పాటు చేసి, జనాన్ని నియంత్రించాల్సిన బాధ్యతగల సీనియర్ పోలీసులు నిర్లక్ష్యం ఎందుకు వహించారో తేలాలన్నారు. ప్రధాని భద్రత, జనం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పోలీసు బాస్‌లు ఎందుకు పట్టించుకోలేదో చీఫ్ ఎలక్షన్ కమిషన్ సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంతో పాటు అందులో పని చేస్తున్న కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగానే సభకు అడ్డంకులు సృష్టించేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టిడిపి, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు సభను బ్రహ్మాండంగా విజయవంతం చేశారని తెలుగుదేశం పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గోరంట్ల రవికుమార్, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి టౌన్, ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు పత్రికా ప్రకటనలో తెలిపారు.

# 12న ఈవిఎంల తొలి విడత ర్యాండమైజేషన్ చేపట్టాలి




**మొదటి పేజీ తరువాయి** నుంచి కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ ఆర్.శ్రీలత హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఈ.ఓ. మాట్లాడుతూ పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య 16 కంటే ఎక్కువగా ఉంటే మే ఒకటో తేదీన రెండో విడత ఈ.వి.ఎం ర్యాండమైజేషన్ చేపట్టాలన్నారు. పోలింగ్ పర్సన్స్కు ర్యాండమైజేషన్ ఏప్రిల్ 4న, పి.ఓ., ఏ.పి.ఓలకు ఏప్రిల్ 18లోపు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని, రెండో విడత శిక్షణను ఏప్రిల్ 28లోపు పూర్తి చేయాలని సి.ఈ.ఓ. దిశా నిర్దేశం చేశారు. వాల్ పెయింటింగ్స్ ఎట్టిపరిస్థితులలోనూ ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. ఫ్లెక్సీలు, పోస్టర్లు, కటౌట్లు ఉంటే వాటికి తప్పని సరిగా అనుమతి అవసరమని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొత్తపేట పంచాయతిలో 104 మెడికల్ క్యాంప్



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం మండలం కొత్తపేట పంచాయతీ ఆఫీస్ నందు 104 సిబ్బంది ఆధ్వర్యంలో ప్రతీ నెల మూడవ మంగళవారం నిర్వహించే మెడికల్ క్యాంపును మంగళవారం నిర్వహించారు. ఈ క్యాంప్ నందు వివిధ పరీక్షలు నిర్వహించి మందులను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్‌పి అనుపమ, ఏఎన్ఎం ఉషారాణి, మెయిల్ అసిస్టెంట్ మధు, 104 సిబ్బంది పవన్, ఆశీర్వాదం ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలే: ఎస్సై సురేష్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: పదవ తరగతి పరీక్షలుకు హాజ రయ్యే విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలి అని సబ్ ఇన్స్పెక్టర్ వై సురేష్ అన్నారు. పదో తరగతి పరీక్షల నేపథ్యం లో మంగళవారం ఆయన సిబ్బందితో పరీక్ష కేంద్రాలను పరివేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద ఎవరిని ఉండని వ్వొద్దని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. పరీక్ష సమయ ంలో విద్యార్థులకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వర్షం పడే అవకాశం ఉంది రైతులు జాగ్రత్తపడాలి: బాలాజీ గంగాధర్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ద్రోని ప్రభావం వలన వర్షాలు పడే అవకాశం ఉంది అని మండల వ్యవసాయ శాఖ అధికారి టి బాలాజీ గంగాధర్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాతావరణ శాఖ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలో వర్షాలు పడే అవకాశం ఉంది కావున రైతులు తమ పొలాల్లోని పంటలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించి జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి సమాచారం కావాలన్నా వ్యవసాయ శాఖ వారిని సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్లూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



కొల్లూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ప్రతి గ్రామంలో ప్రజల వద్దకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఈరోజు కొల్లూరు పంచాయతీ కార్యాలయంలో మంగళవారం, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కొల్లూరు పీ హెచ్ సీ వైద్యులు డా.సుష్మ స్పెషల్ డాక్టర్స్ డా . అజింఖ్య పాల్గొని, ప్రజలకు వైద్య సేవలు అందించి, టెస్టులు నిర్వహించి ,ఉచితంగా మందులు అందించడం జరిగింది.క్యాంపు నందు 382 మంది ప్రజలు పాల్గొనడం జరిగింది.ఎం పీ డీ ఓ లక్ష్మి కుమారి,క్యాంప్ ని సందర్శించి వైద్య సేవలు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలోవైద్య సిబ్బంది ఏ.ఎన్ ఎమ్, ఎం ఎల్ హెచ్ పీ, ఆశావర్కర్లు, సూపర్వైజర్స్, 104 సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు పంచాయతీ సెక్రెటరీ మల్లికార్జున రావు పాల్గొన్నారు.

## మార్క్‌ఫెడ్ ద్వారా మద్దతు ధరకు మినుము, పెసర కొనుగోలు



నగరం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆయా గ్రామాల్లో రబీలో మినుము, పెసర పంటలు వేసిన రైతుల వద్దనుంచి మద్దతు ధరకు మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయనున్నా మని మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బాబు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ముందుగా మినుము, పెసర పంటలు పండించిన రైతులు తమ పేర్లను ఆయా రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసికోవాలన్నారు. తక్కువ రేట్లకు బయటి వారికి తమ పంటలను అమ్ముకొని నష్టపోవద్దని, మార్క్ ఫెడ్ ద్వారా మినుము రూ.6950లు, పెసలు రూ.8558లు చొప్పున మద్దతు ధర చెల్లించనున్నామన్నారు.

# నేటి నుంచి శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు







భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 20వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి.చరిత్ర పుటల్లో ప్రాముఖ్యత సంతరించుకుని భక్తులను విశేషంగా అలరిస్తూ శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా 20న ధ్వజారోహణ,21న పుష్పసేవ,22 న పొన్నమాను సేవ,23 న జగజ్ జ్యోతి,ఎదురుకోల, స్వా మి వారి దివ్య కళ్యాణోత్సవం,24 న కళ్యాణ మల్లే శ్వరుని దివ్య రథోత్సవం,రాత్రి గం 10 లకు హైమశ్రీ గోపాలనాట్యమండలి పేటేరు వారిచే సత్య హరిచంద్ర నాటకం ప్రదర్శించబడుతుంది.25 న స్వామివారి వసంతోత్సవం,రాత్రి సహస్ర దీపోత్సవం, ధ్వజ అవరోహణ,రాత్రిగం 8 లకు శ్రీకృష్ణ మంజీర కూచిపూడి నాట్యమండలి కళానిలయం వారి నృత్య ప్రదర్శన బాడుగ అనిల్ కృష్ణ మాస్టారు ఆధ్వర్యంలో ప్రదర్శించబడుతుంది.గం10 లకు హైమ శ్రీ గోపాలనా ట్య మండలి పేటేరు వారిచే దేవ నర్తకి(హాస్య)నాటకం ప్రదర్శించబడుతుంది.26న పవళింపు సేవ నిర్వహి స్తారు. భట్టిప్రోలు నడిబొడ్డున గల శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవాలయాన్ని1689 వ సంవత్సరంలో భట్టిప్రోలు-అద్దేపల్లి పద్మశాలీయ బహు త్త మ సంఘం ఆధ్వర్యంలో నిర్మించారు. అప్పటి నుం చి ప్రతి సంవత్సరం కార్తీక మాస పూజలు, దేవీ నవ రాత్రులు,ఫాల్గుణ మాసంలో బ్రహ్మోత్స వాలు, క్రమం తప్పకుండా జరుగుతున్నాయి. బ్రహ్మో త్సవాల కు 1910 లో ఒక రథాన్ని నిర్మించారు.ఆ రథం 1913 లో దీపావళి పర్వదినాన సిసింద్రీ రవ్వలు పడి పూర్తిగా దగ్ధం కాగా, మూడు సంవత్సరాల పాటు రథోత్సవానికి అంతరాయం ఏర్పడింది.1916 లో నూతన రథం నిర్మా ణం జరిగినప్పటి నుంచి క్రమం తప్పకుండా ప్రతి ఏటా రథోత్సవం జరుగుతూనే ఉంది.ఆంధ్ర రాష్ట్రంలోని అతి పెద్ద రథాల లో భట్టిప్రోలు రథం పేరుగాంచిందని చెప్పవచ్చు.ఈ రథం ఎత్తు 36 అడు గులు,45 అడు గుల చుట్టుకొలత,19 అంగుళాల మం దం కలిగిన నాలుగు చక్రాలు 6 అడుగుల ఎత్తులో ఉంటాయి. 8.5 అంగుళాల ఇరుసుతో ఒక్కోచక్రం 26 అడుగుల వ్యాసార్థం కలిగి ఉన్నాయి. ఈ రథాన్ని కృష్ణా జిల్లా గుడివాడ సమీపంలో గల పెద పారుపూడి కి చెందిన విశ్వబ్రాహ్మణుడు పడపా వీరభద్రుడు ఎంతో దైవ భక్తితో మలిచాడని చరిత్ర తెలుపుతోంది.రథానికి నాలుగు వైపుల ఉన్న అతి చిన్న శిల్పాలను, సింహపు బొమ్మలను కళా నైపుణ్యం ఉట్టి పడే విధంగా మరి చారు.రథం ఇరుసు వరకు చెక్కిన శృంగార శిల్ప భంగి మలు చూపరు లను ఇట్టే ఆకర్షిస్తాయి. రథంపై గల ద్వారపాలకులను సింహపురం వెంకట సుబ్బయ్య (తిరుపతి)రూపకల్పన చేశారు.

## ఈ నెల 28 న బార్ అసోసియేషన్ ఎన్నికలు



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె బార్ అసోసియేషన్ న్యాయవాదుల సంక్షేమ సంఘ పాలకవర్గ ఎన్నికలు ఈ నెల28 న నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి ప్రముఖ న్యాయవాది గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు.2023-2024 పాలక వర్గ పరిపాలన సమయం ముగిసిన సందర్భంగా 2024-2025 నూతన పాలక వర్గం ఎన్నికల నోటిఫికేషన్ ను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 21వ తేదీన ఉదయం 10:30 నుంచి 22వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు నామినేషన్ లు స్వీకరిస్తామని వాటి పరిశీలన ఉపసంహరణ 23వ తేదీ ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు జరుగుతుందన్నారు. ఎన్నికలు 28వ తేదీ ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 వరకు జరుగుతాయని అదే రోజు ఓట్ల లెక్కింపు నూతన కమిటీ విజేతలను ప్రకటిస్తామని ప్రశాంత్ తెలిపారు. అధ్యక్షులుగా పోటీ చేసేవారు న్యాయవాద వృత్తిలో 12 సంవత్సరాల అనుభవం ఉండి ఐదువేల రూపాయలు ధరవత్తు ఉపాధ్య క్షులుగా పోటీ చేసేవారు 10 సంవత్సరాల అనుభవం ఉండి 3000 రూపాయలు ధరావత్తు కార్యదర్శి సంయుక్త కార్యదర్శిగా పోటీ చేసేవారు 8 సంవత్సరాల అనుభవం ఉండి 2000 ధరవత్తు గ్రంథాలయ కార్యదర్శి కోశాధికారి క్రీడలు సాంస్కృతిక విభాగం మహిళా ప్రతినిధులు కూడా ఆరు సంవత్సరాల అనుభవం ఉండి 1000 చెల్లించాలని తెలిపారు. కార్యవర్గ సభ్యులు రెండు సంవత్సరాలు అనుభవం ఉండి 500 రూపాయలు ధరావత్ చెల్లించాలని సూచించారు. గత సంవత్సరం సభ్యత్వం చెల్లించని వారు ఎన్నికల లోపు చెల్లించాలని కోరారు. రాజకీయ కులమత పార్టీలకు అతీతంగా జరుగుతాయని న్యాయవాదులు తమ ఓటును తప్పకుండా వినియోగించుకోవాలని ప్రశాంత్ కుమార్ కోరారు.

## వేతనాలు పెంపుకై అర్జీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ జై నివాస్ ఆదేశానుసారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం నందు గ్రీవెన్స్ డే నిర్వహించారు జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ. ఆమె స్పందిస్తూ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఉద్యోగుల వేతనాలకు సంబంధించిన సమస్యలపై 30 వినతి పత్రాలను సమర్పించారని త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

## బూత్ స్థాయిలో నాయకులందరూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కనిగిరి మండలం రూరల్ బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు .ముఖ్య అతిథులుగా కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ,నియోజకవర్గ పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి లు హాజరయ్యారు .ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో పార్టీని పటిష్టం చేయడంలో బూత్ కమిటీ నాయకులందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రతి ఓటర్ వైసీపీ పార్టీకి ఓటు వేసే విధంగా సంక్షేమ పథకాలపై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామ బూత్ కమిటీ నాయకులందరూ కార్యకర్తలను నాయకులను సమన్వయ పరుస్తూ వైసీపీని విజయ పదంలో దూసుకు వెళ్లేలా కృషి చేయాలని బూత్ కమిటీ నాయకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, కనిగిరి జడ్పిటిసి కస్తూరి రెడ్డి,ఏడవల్లి సర్పంచ్ కాసుల గురవయ్య, మాజీ సింగల్ విండో చైర్మన్ సూరసాని మోహన్ రెడ్డి ,రూరల్ బూత్ కమిటీ అధ్యక్షులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు వైకాపా రేపల్లె నియోజకవర్గ ప్రచారానికి శ్రీకారం



నగరం, మేజర్‌న్యూస్ : రేపల్లె అసెంబ్లీ నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారాన్ని నేడు అనగా 20వ తేదీన స్థానిక మండల పరిధిలోని పెద్దవరం గ్రామం నుంచి ప్రారంభిస్తున్నట్లు ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య తెలిపారు. అదే రోజు ఉదయం 9 గంటలకు పెద్దవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీరంగనాథ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టను న్నామన్నారు. రాజ్యసభ సభ్యుడు మోపి దేవి వెంకటరమణరావు, నియోజక వర్గ వైకాపా అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్‌లు పాల్గొంటారన్నారు. మండలంలోని ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, సచి వాలయ కన్వీనర్లు, గృహ సారథులు, ఆ యా పదవుల్లో వున్న పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## కనిగిరి పట్టణంలో పర్యటించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కనిగిరి పట్టణ పురవీధుల్లో మంగళవారం విస్తృతంగా పర్యటించారు .ఈ సందర్భంగా పలు షాపుల యజమానులను కలిసి వైసీపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ,సుపరిపాలన గురించి వివరించి అలాంటి పరిపాలన తిరిగి కొనసాగాలంటే తిరిగి వైసిపి ప్రభుత్వం రావాలని అన్నారు.ఎప్పుడు అందుబాటులో ఉంటానని పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు .వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అమూల్యమైన ఓట్లను వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి ,జాతీయ వాసవి సత్రాల సముదాయాల చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు గొబ్బిళ్ళ శీను, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి తెలుగుదేశంలోకి పెరుగుతున్న చేరికలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలో రోజురోజుకు వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు ఊపందుకున్నాయి. మంగళవారం నాడు బాపట్ల పట్టణంలోని వేగేశన గృహంలో జరిగిన కార్యక్రమంలో కర్లపాలెం కొత్తూరు నుంచి సయ్యద్ రఫి ఆధ్వర్యంలో 3 ,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ఆధ్వర్యంలో 5 ,నల్లమోతువారిపాలెం గ్రామం నుంచి 34 మంది బాపట్ల నియోజకవర్గ టీడీపీ ,జనసేన ,బీజేపీ పార్టీ ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు.వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వై .భూపతిరావు ,పఠాన్ అహ్మద్ బాష ,సయ్యద్ రఫి ,షేక్ సలీమూన్ ,షేక్ బాజి తదితరులు పాల్గొన్నారు.

# సి విజిల్ యాప్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వండి: ముఖేష్ కుమార్ మీనా

బాపట్ల, మేజర్‌న్యూస్: రాజకీయ పార్టీల ప్రచారాలను ప్రభుత్వ స్థలాల్లో అనుమతించరాదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా స్పష్టం చేశారు. విజయవాడ నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి చెప్పారు. జిల్లా సరిహద్దులలోని చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలపై నిఘా పెరగాలన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలన్నారు.ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్మెంట్ విధానాన్ని విస్తృత స్థాయిలో వినియోగించాలన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా అందే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం ముఖ్యమన్నారు. ఎన్నికల ప్రవర్తన




నియమావళిని పటిష్టంగా అమలుపరచడంలో రాజీపడొద్దన్నారు. ప్రభుత్వ ప్రాంగణాలు, వాణిజ్య స్థలాల్లో రాజకీయ ప్రకటనలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టరులు, బ్యానర్లను అనుమతించరాదన్నారు. రాజకీయ పార్టీలకు నూతన అనుమతులు ఇచ్చే అం శాలలో



అందరికీ సమాన హక్కులు, అవకాశాలు,పరిమతులు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జేసీ సిహెచ్ శ్రీధర్, ఈఆర్ఓ లు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య పాల్గొన్నారు.

## బలిజేపల్లిలో అఖిలేష్ ఎన్నికల ప్రచారం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: తెలుగుదేశం, జనసేన,బిజెపి,పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న నక్కా ఆనందబాబు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన తనయుడు నక్క అఖిలేష్ మండలంలోని బలిజేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలు అందిస్తూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని,సైకిల్ గుర్తుకు ఓటు వేసి నక్కాఆనందబాబును గెలిపించాలని అభ్యర్థి స్తున్నారు, ఆనందబాబు తనయుడు యువ నాయకుడు అఖిలేష్ తో పాటు ఎన్నికల ప్రచారంలో యువత ఉత్తే జంగా పాల్గొంటుండగా, ఆనందబాబు తనయుడు అఖి లేష్ ను చూసేందుకు మహిళలు ఆసక్తి కనబరు స్తున్నా రు. ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా పలకరి స్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు.ఆయనతో పాటు పార్టీ నాయ కులు దొప్పలపూడి సుధాకర్,మాజీ ఎంపిటిసి బెల్లం కొండ వెంకటేశ్వర్లు,పరిశా రాము,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు తొలి ప్రాధాన్యత ఇస్తా: ఈ ఊరు గణేష్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: నాకు ఓటు వేసి గెలిపిస్తే ప్రజా సమస్యలపై పోరాడతాను అని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. మంగళవారం ఆరుంబాక పంచాయతీలోని ఏమినేని వారిపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు కుప్పంలో ఆయన కొడుకు లోకేష్ మంగళగిరిలో గెలిచే పరిస్థితి లేదన్నారు. ప్రతిపక్షాలు పొత్తులతో వచ్చినా వైసీపీ విజయాన్ని అడ్డుకోలేరన్నారు. రాబోవు ఎన్నికల్లో రేపల్లెలో వైసీపీ జెండా ఎగరవేస్తానని డాక్టర్ గణేష్ ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ప్రచార అస్త్రాలని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని డాక్టర్ గణేష్ కోరారు. ప్రచారంలో ఎన్నికల ప్రచారంలో గ్రామ సర్పంచ్ కామినేని కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు రావూరు సునీత, డాక్టర్ ఈవూరు కేశవతి, డాక్టర్ సృజన్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనగాని సమక్షంలో 30 కుటుంబాలు టీడీపీలో చేరిక



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని రాంభట్ల వారి పాలెం గ్రామానికి చెందిన రెడ్డి సామాజిక వర్గం తెలుగుదేశం-బిజెపి-జనసేన ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకు చెందిన 30 కుటుంబాలు మూకుమ్మడిగా గుడ్ బై చెప్పి అనగాని సమక్షంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. మంగళవారం బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారందరికీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార్ స్వామి, అక్కల రామసుబ్బారెడ్డి, పిట్టు సాంబిరెడ్డి, చిరంజీవి రెడ్డి, దుర్గారెడ్డి, జన్ను పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలోకి వలసలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలోని వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి వలసలు వచ్చే వారి సంఖ్య రోజుకు పెరుగుతుంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపికి మద్దతు తెలుపుతూ పలువురు పార్టీలోనికి రావటం శుభ పరిణామం అని రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా నిజాంపట్నం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మిడీరామకృష్ణ ఆధ్వర్యంలో నిజాం పట్నం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు లంకే వీరరాఘవ య,నాయుడు భాస్కరరావు, పీతా రమేష్ ,మొకా శ్రీనివాసరావు, చెన్ను అంతిరాజులు, మరి కొంతమంది మంగళవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ సమక్షంలో పార్టీలో చేరారు. వీరందరికీ అనగాని పార్టీ



కండవాకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావించి న యువత పెద్ద ఎత్తున పార్టీలోకి రావడం శుభ సూచకమన్నారు. వైసిపి పాలకులు అభివృద్ధిని మరచి అవినీతి అరాచక పాలన సాగించారని విమర్శించారు. రానున్న ఎన్నికలలో అరాచక పాలనను అంతమొందిం చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## స్మార్ట్‌ఫోన్లు వినియోగంతో కంటి సమస్యలు అధికం

నగరం, మేజర్ న్యూస్ : నేటి యువత గంటల తరబడి స్మార్ట్‌ఫోన్లు వినియోగిస్తున్నారని, దీనితో నాడీ, నేత్ర సంబంధ, మానసిక సమస్యలు తలెత్తుతాయని తెనాలి నేత్రాలయ ఐ కేర్ వైద్యనిపుణులు షేక్ సైదా అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నగరం శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో సత్తెనపల్లి హెల్ప్ ఫౌండేషన్, గుంటూరు నెహ్రూ యువ కేంద్రం, తెనాలి నేత్రాలయ ఐ కేర్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు అధికంగా కంప్యూటర్, టీవీలను ఎక్కువ సమయం చూడటం వలన కంటి సమస్యలు ఉత్పన్నమౌతాయన్నారు.



కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటనారాయణ, ఏఓ ఎం. సుధాకరరావు, హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు, కళాశాల ఎన్‌సిసి కేడెట్లు, హాస్పటల్ సిబ్బంది సుభాని, వనిత, మారుతి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కండ్రిక గ్రామంలో టీడీపీలో చేరికలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వెలిగండ్ల మండలం కొత్త కండ్రిక గ్రామంలో వైయస్సార్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు వైయస్సార్ పార్టీ వీడి మంగళవారం కనిగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఉగ్ర నరసింహ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన వైసీపీ విధానాలు నచ్చకనే వైయస్సార్ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపుకు సర్వ శక్తులు వడ్డీ గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి



వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గం క్లస్టర్ కోఆర్డినేటర్ దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, సానా జైపాల్ రెడ్డి, వెన్న వెంకటేశ్వర రెడ్డి, వెన్న పిచ్చిరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీలో చేరిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు ఒక లారీ సీజ్





పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో నగరం మండలం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను ఒక లారీ పిట్టలవానిపాలెం మండలంలో ప్రవేశించి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా బాపట్ల సబ్ సిఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి వలపన్ని మరి పట్టుకున్నారు.పట్టుబడిన వాహనాలను చందోలు పోలీస్ స్టేషన్ కు తరలించగా చందోలు ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేసి కోర్టుకు పెట్టినట్లు ఆయన తెలియజేశారు.

## ఓటు హక్కు వేసేందుకు వృద్ధులకు ఏర్పాట్లు



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాబోవు సాధారణ అసెంబ్లీ, లోక్ సభ (2024) ఎన్నికల్లో భాగంగా ప్రకాశం జిల్లా స్వీప్ టీమ్ ఆధ్వర్యంలో దేవుడు చెరువులోని సమతా వృద్ధాశ్రమం, భాగ్యనగర్‌లోని ఆదర్శ్ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు ఓటింగ్ రోజున ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారు తమ ఓటు హక్కును వినయోగించుకొనుటకు కావల్సిన ఏర్పాట్లు గురించి చర్చించారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునేం దుకు తోడ్పాటును అందిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా స్వీప్ నోడల్ అధికారులు డాక్టర్ రవి, జ్యోతి, అర్చన, సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఖాజీపాలెంలోఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు శ్రమదానం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఖాజీపాలెం కె.వి.ఆర్ అండ్ ఎం కె ఆర్ కళాశాల ఖాజీపాలెం ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ సర్పంచ్ కుంతం అనూష ప్రసన్న రాజు ఆధ్వర్య ంలో ఖాజీపాలెం గ్రామపంచాయతీ లోని రహదారుల వెంబడి ఉన్న మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమ ంలో ఎన్ ఎస్ ఎస్ క్యాంపు ఆఫీసర్ ఏడుకొండలు, ఖాజీపాలెం గ్రామ సెక్రటరీ శ్రీనివాసరావు, వీఆర్వో నాగరాజు, కుంతం ప్రసన్న రాజు, పిఎసిఎస్ చైర్మన్ దేవేంద్ర రాజు, జడ్పీహెచ్ స్కూల్ చైర్మన్ గుమ్మడి సీతయ్య, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 'ప్రజాగళం' సభ భద్రతా వైఫల్యం పై విచారణ చేపట్టాలి: ఎమ్మెల్యే గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్: దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరైన చిలకలూరిపేట బొప్పూడి ప్రజాగళం సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. లక్షలాది మంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతం అన్నారు. మూడు పార్టీల కార్యకర్తలు అభిమానులంతా పాల్గొని సభను విజయవంతం చేశారని అయితే ట్రాఫిక్ జామ్ వల్ల వేలాది మంది సభకు రాలేకపోయారని అన్నారు. ప్రధానమంత్రి ఈ సభ ద్వారా ఒకటి స్పష్టం చేశారన్నారు. ఏపీ ప్రజల కష్టాలు తనకు తెలిసని, వచ్చే ఐదేళ్లు ఎంతో కీలకమైనవని, ఏపీ ప్రజలకు అండగా ఉంటానన్నారు. ఐదు సంవత్సరాల జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, అవినీతి, దోపిడీలో అధికార వైసీపీ నేతలు పోటీ పడ్డారని సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశారని తెలిపారు. ఏపీ ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరిపేట సభ ద్వారా తెలుస్తుందని ఈ అరాచక పాలనకు అంతం చేయడానికి ప్రజలంతా సమాయత్తం కావాలని ప్రధాని పిలుపునిచ్చారని తెలిపారు. ఆరోగ్యశ్రీ సహ అనేక పథకాలకు కేంద్రం నిధులు ఇస్తున్నా ఏపీ ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటూ అంతా తామే ఇస్తున్నట్టు ప్రసారం చేసుకుంటుందని ప్రధాని చెప్పింది నూటికి నూరు శాతం నిజం అని తెలిపారు. లక్షలాది మంది ప్రజలు హాజరైన సభకు పోలీసులు ఇచ్చే భద్రత ఇదేనా అని ప్రశ్నించారు. దాదాపు 12 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయిందని, స్వయంగా ప్రధాని హాజరైన సభ వైపు జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా అన్నారు. పోల్స్ ఎక్కిన వారు దిగాలని వారిని స్థానిక పోలీసులు నియంత్రించాలని స్వయంగా ప్రధాని చెప్పారంటే పోలీసు వైఖరి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని భద్రత, జనం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పోలీస్ బాస్ లు ఎందుకు పట్టించుకోలేదో చీఫ్ ఎలక్షన్ కమిషన్ సమగ్ర విచారణ చేయాలని కోరారు. జగన్ రెడ్డి ప్రభుత్వంతోపాటు అందులో పని చేస్తున్న కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగానే సభకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించారని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెదేపా, జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలు సభను బ్రహ్మాండంగా విజయవంతం చేశారని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.



## టీడీపీ కార్యకర్త మునయ్యను గొడ్డలితో నరికి చంపటం దుర్మార్గం: ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: వైసీపీ రాక్షస జాతికి చెందిన పార్టీ అని గిద్దలూరు టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి వైసీపీ చేస్తున్న హత్యా రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తూ గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం కోల్పోతున్నారన్న అక్కసుతో వైసీపీ రాక్షస మూకలు నరమేధం సాగిస్తున్నాయని, గిద్దలూరు నియోజకవర్గం, గిద్దలూరు మండలం, గడికోట పంచాయతీ పరమేశ్వర నగర్‌కు చెందిన టీడీపీ నాయకుడు పాముల మునయ్య హత్యను తీవ్రంగా ఖండించారు. మా టీడీపీ కార్యకర్తలపై దాడులు చేసినవారిని, హత్యలు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని, చిలకలూరిపేట ప్రజాగళం సభకు గ్రామం నుంచి పెద్ద ఎత్తున జనాన్ని తరలించాడన్న అక్కసుతో వైసీపీ రాక్షస మూకలు గొడ్డలితో మునయ్యను నరికి చంపారని, సొంత బాబాయిని గొడ్డలితో నరికి చంపిన వైసీపీ నాయకుల్ని, గ్రామాల్లో వైసీపీ కార్యకర్తలు ఆదర్శంగా తీసుకున్నారన్నారు. ఎన్నికల సంఘం వైసీపీ పార్టీకి ఫ్యాన్ గుర్తును రద్దు చేసి, గొడ్డలి గుర్తు కేటాయించాలి. మునయ్యను రాజకీయ హత్య చేసిన నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని నిందితుని వెనుక ఉన్న రాజకీయ నాయకుల పై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాముల మునయ్య కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ ప్రెస్ మీట్‌లో గిద్దలూరు మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, కడియం శేషగిరి, బిల్లా రమేష్ యాదవ్, బాబాయ్‌లు పాల్గొన్నారు.

## మామిడి పంట సాగుపై రైతులకు అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో మండల ఉద్యాన శాఖాధికారిణి బి.జ్యోతి ఆధ్వర్యంలో మామిడి పంటపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మంగళవారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి పంటలో ఆశించే పండు ఈగ గుర్తింపు లక్షణాలు, నష్ట పరిచే విధానాల



గురించి వివరించారు. అలాగే పండు ఈగ ఆశించిన పొలాల్లో తీసుకోవాల్సిన చర్యలు, లింగాకర్షక బుట్టలు, జిగురు అట్టల ఉపయోగాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. లింగాకర్షక బుట్టలు తీసుకోవాలి అనుకునే రైతులు నూజివీడు పరిశోధన కేంద్రాన్ని ఈ నెంబర్‌తో సంప్రదించాలని 9494491036 ఆమె తెలిపారు. అలాగే జిగురు అట్టలు కావాల్సిన రైతులు కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో సంప్రదించాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో కరేడు వ్యవసాయ సహాయకులు అర్.వంశీ కృష్ణ, జి.మానస ప్రియదర్శిని, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన ఓబులరెడ్డి పల్లె

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో రాచర్ల మండలం, పాలకవీడు పంచాయతీ, ఓబుల్ రెడ్డి పల్లె గ్రామానికి చెందిన 40 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టిడిపి కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



రాబోయే ఎన్నికల్లో రాచర్ల మండలంలో అశోక్ రెడ్డికి అత్యధిక మెజార్టీ తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి టిడిపిలో చేరిన సూరా బాలరంగారెడ్డి, మండ్ల కాశీరావు, బొంత ప్రభాకర్, సూరా రామచంద్రారెడ్డి ,యనుముల రామిరెడ్డి, గంగుల పెద్దిరాజు, సూర రాఘవేంద్రారెడ్డి, ఎనుముల రమణారెడ్డి, కొండ రాజశేఖర్ రెడ్డి, పందనబోయిన పెద్ద బాల రంగయ్య, బొగ్గు కాశిరావు, సూరా లక్ష్మిరెడ్డి, మండ్ల కాశీమురళీ, మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 250 మంది మైనార్టీలు టీడీపీ తీర్థం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో గిద్దలూరు మండలం, ముండ్లపాడు గ్రామానికి చెందిన మండల కోఆప్షన్ మెంబర్‌తో సహా 250 మంది మైనార్టీ సోదరులు వైసీపీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి



సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో మైనార్టీ సోదరులంతా ఐకమత్యంతో పనిచేసి ముండ్లపాడు పంచాయతీలో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీ తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వందలాది మంది ముస్లిం మైనార్టీ సోదరులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అంకమ్మతల్లిని దర్శించుకున్న ఇంటూరిరాజేష్

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని అంకమ్మ తల్లి గుడిలో టిడిపి నెల్లూరుపార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానికనాయకులు పాల్గొన్నారు.

## పట్టణంలో బాబు షూరిటీ - మీ భవిష్యత్తుకు గ్యారెంటీ

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 26వ వార్డు తానికొండ వారి కొష్టాలు, ఐఎన్ఆర్ గార్డెన్స్ లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శంఖారావం కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి-బిజెపి-జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి



నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ, ఆయన సతీమణి సౌజన్య ఇంటింటి ప్రచారం నిర్వహించడంతోపాటు భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంచారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారని సౌజన్య తెలియజేశారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తారని తెలిపారు. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా చేయడంతో పాటు అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల



రూపాయల ఆర్థిక సహాయం చేస్తారని సౌజన్య తెలిపారు.అలాగే యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు ఇస్తారని, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాల వారికి అండగా నిలుస్తామని, పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులుగా మార్చే కార్యక్రమం అమలు చేస్తారని అన్నారు. కందుకూరు నియోజవర్గంలో ఇంటూరి నాగేశ్వరరావుకు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రత్తయ్య, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ మహిళా కమిటీ నాయకులు వార్డు మహిళలు, స్థానిక నాయకులు మర్రిపూడి మల్లికార్జున, వెంకటరమణయ్య, కేశినేని రమేష్ చెన్నారెడ్డి, దత్తు, తానికొండ గంగయ్య, మందాడి మనోజ్ కుమార్, కొచ్చర్ల శ్రీను, సంగా పాండురంగారావు, ఉన్నం కొండలరావు, పొన్నగంటి వెంకట్రావు, దామా రాంబాబు, కరీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

## గోన ఆశీర్వాదంకి ముత్తుముల జన్మదిన శుభాకాంక్షలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో సెయింట్ పాల్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ గోన ఆశీర్వాదం పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలో గిద్దలూరు టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



# టిడిపితోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు

- జగన్ పాలనతో అభివృద్ధి నిలిచింది
- రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో సంక్షేమ రాజ్యం
- 'ప్రజాగళం' సభ భద్రతా వైఫల్యంపై విచారణ చేపట్టాలి
- తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి



మార్టూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజల ఉజ్వల భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలంటే తెలుగుదేశం పాలన రాష్ట్రానికి అవసరమని ఆ పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆయన కలిసిన నాయకులు కార్యకర్తలతో మాట్లాడారు. గతంలో చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో అగ్రగామిగా నిలిపారని, గత ఐదేళ్లుగా అన్ని కార్యక్రమాల్లో అట్టడుగు స్థాయికి వెళ్ళిందన్నారు.రానున్న తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తుందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించడం లక్ష్యంగా అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. ప్రజలందరూ ముందుకు వచ్చి తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ప్రజలందరి సంక్షేమం కోసం మళ్లీ రామన్న రాజ్యం కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించి ముందుకు సాగాలన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన చిలకలూరి పేట బొప్పాడి "ప్రజాగళం" సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లక్షలాదిమంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. బీజేపీ, టీడీపీ, జనసేన తొలి ఎన్డీఏ సభ నభూతో నభవిష్యత్ అన్నట్టు విజయ వంతమైందన్నారు. మూడు పార్టీల కార్యకర్తలు, అభిమా నులంతా పాల్గొన్ని సభను విజయవంతం చేశారన్నారు. అయితే ట్రాఫిక్ జామ్ వల్ల వేలాదిమంది సభకు రాలేకపోయారన్నారు. ప్రధానమంత్రి ఈ సభ ద్వారా ఒకటి స్పష్టం చేశారని, ఏపీ ప్రజల కష్టాలు తనకు తెలుసనని, వచ్చే ఐదేళ్లు ఎంతో కీలకమైనవని ఆయన చెప్పారని పేర్కొన్నారు.ఏపీ ప్రజలకు అండగా ఉంటానన్నారని వివరించారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, అవినీతి, దోపిడీలో అధికార వైసీపీ నేతలు పోటీ పడ్డారని సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశారని, ఏపీ ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరి సభ ద్వారా తెలుస్తోందన్నారు. ఈ అరాచక పాలనకు అంతం పలుకుదామని ప్రధాని పిలుపు నిచ్చారన్నారు. ఆరోగ్య శ్రీ సహా అనేక పథకాలకు కేంద్రం నిధులిస్తున్నా ఏపీ ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటూ అంతా తామే ఇస్తున్నట్టు ప్రచారం చేసుకుంటోందని ప్రధాని చెప్పింది నూటికి నూరు పాళ్లు నిజం అన్నారు. లక్షలాది మంది ప్రజలు హాజరైన సభకు పోలీసులు ఇచ్చే భద్రత ఇదేనా? కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయిందన్నారు. స్వయంగా ప్రధాని హాజరైన సభ వైపు జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా? పోల్స్ ఎక్కినవారు దిగాలని, వారిని స్థానిక పోలీసులు నియంత్రించాలని స్వయంగా ప్రధానే చెప్పారంటే పోలీసు వైఖరి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు.ప్రధానమంత్రి సభలో క్రౌడ్ మేనేజ్ మెంట్ బాధ్యత ఎవరిది? అధికారులను ఏర్పాటుచేసి, జనాన్ని నియంత్రించాల్సిన బాధ్యత సీనియర్ పోలీసు అధికారులకు లేదా? మరి ఎందుకు నిర్లక్ష్యం వహించారో తేల్చాలన్నారు.ప్రధాని భద్రత, జనం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పోలీస్ బాస్ లు ఎందుకు పట్టించుకోలేదో చీఫ్ ఎలక్షన్ కమిషన్ సమగ్ర విచారణ చేయాలన్నారు.జగన్ ప్రభుత్వంతో పాటు అందులో పనిచేస్తున్న కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగానే సభకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు సభను బ్రహ్మాండంగా విజయవంతం చేశారన్నారు. ప్రజలందరూ ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకొని రాష్ట్రాన్ని గాడిలో పెట్టగల సమర్థ నాయకత్వానికి అధికారం ఇవ్వాలన్నారు.

## ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు 'సువిధ పోర్టల్'ని వినియోగించుకోవాలి

### రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్, ప్రచారానికి అనుమతి కోరుట, అఫిడవిట్ సమర్పణకు 'సువిధ పోర్టల్ 'ను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. దీనిపై అవగాహన కలిగించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం ఆయన కలెక్టరేట్లోని తన ఛాంబరులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి, బహిరంగ సభ నిర్వహణకు 48 గంటలు ముందుగా ఈ పోర్టల్ ద్వారా అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఇందుకోసం వినియోగించే ప్రచార సామగ్రి వివరాలను కూడా తెలియజేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో పోలింగ్ స్టేషన్ల వివరాలను కూడా తక్షణమే ఈ పోర్టల్లో అప్లోడ్ చేయాలని ఆర్.ఓలను కలెక్టర్ ఆదేశించారు. ఆఫ్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, సంబంధిత పత్రాలను వ్యక్తిగతంగా తమకు అందజేయవచ్చని చెప్పారు. సువిధ యాప్‌లను వినియోగించుకోవడంపై త్వరలోనే ఒక వర్క్ షాప్ నిర్వహిస్తామని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీ. ఆర్. గోపాల కృష్ణ, డి.ఆర్.ఓ ఆర్.శ్రీలత, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డి.టి.సి. సుశీల, సువిధ నోడల్ ఆఫీసర్, పోలీసు, విద్యుత్, ఇతర శాఖల అధికారులు, వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ, టి.డి.పి., జనసేన, ఇండియన్ నేషన్ కాంగ్రెస్, బి.జె.పి., బి.ఎస్.పి., సి.పి.ఎం., ఆమ్ ఆద్మీ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మంగళవారం సాయంత్రం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణతో కలసి ఒంగోలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేస్తున్న కంట్రోల్ రూమ్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేస్తున్న సీ విజిల్ విభాగం ఏర్పాట్లను పరిశీలించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీ విజిల్ కాలర్‌లతో జిల్లా కలెక్టర్ ఫోన్‌లో సంభాషించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట సీ విజిల్ నోడల్ అధికారి, జిల్లా ఉపాధి కల్పన అధికారి భరద్వాజ్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ విన్నర్‌గా సెయింట్ ఆన్స్ కాలేజీ జట్టు



వేటపాలెం,మేజర్‌న్యూస్: ఇటీవల చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి గుంటూరులో నిర్వహించిన నోవమ్-24 స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో సెయింట్ ఆన్స్‌కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల వాలీబాల్ జట్టు విన్నర్స్‌గా నిలిచి కప్పు గెలుపొందినట్టు కళాశాల సెక్రటరి వనమా రామ కృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.జగదీష్‌బాబు మాట్లాడారు. చలపతి ఇన్స్టిట్యూట్ నిర్వహించిన నేషనల్ లెవల్ స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో వాలీబాల్ జట్టు విన్నర్స్‌గా నిలవడం ఎంతో సంతోషదాయ కమన్నారు. అనంతరం కళాశాలవ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈపోటీలలో ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల నుండి సుమారు 28 కళాశాలల నుండి వాలీబాల్ జట్లు పాల్గొనగా, ఫైనల్ పోటీల్లో కాకినాడ కైట్ కళాశాల జట్టుపై గెలిచి విన్నర్స్ నిలిచినట్లు తెలిపారు. ఈ జట్టులో ఆర్. రమణ, యం. రేవంత్, మణి వెంకట మణి కుమార్, కె.వెంకట శివారెడ్డి, ఆర్ విష్ణు బాబు, యస్.తాతాజి, జి.సాయికృష్ణ, కె.ఆండ్రూస్, జి.వెంకట రమణ తేజ రెడ్డి, కె.సాయికుమార్, కె.సన్ని, యం.మణికంఠలు జట్టులో పాల్గొనట్టు తెలిపారు. విన్నర్స్‌గా గెలుపొందిన ఈ జట్టుకు నగదు బహుమతి బహుకరించారని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ విభాగాధిపతులు, మేనేజర్ ఆర్.వి. రమణ మూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, వాలీబాల్ జట్టు విద్యార్థులను అభినందించారు.

## మాగుంట రాఘవరెడ్డిని కలిసిన తెలుగుదేశంపార్టీ నాయకులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి రెండు రోజుల క్రితమే తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు సమక్షంలో మాగుంట శ్రీనివాసులు రెడ్డి, తనయుడు మాగుంట రాఘవ రెడ్డి తెలుగుదేశంపార్టీలో చేరినందున వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం, శాలువాతో సత్కరించిన తెలుగుదేశం పార్టీ వివిధ ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీమ్, పాత సింగరాయకొండ పంచాయతీ టిడిపి ఉపాధ్యక్షులు కొట్టే జాలయ్య, బాపట్ల శివకుమార్‌యాదవ్(చిన్ని), మసనం నరేష్ యాదవ్, పిగిలి శ్రీనాథ్‌యాదవ్, పాల్గొని మాగుంట రాఘవరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అరాచక వైసీపికి పతనం ఖాయం :టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

### తెలుగుదేశంపార్టీలో 36 కుటుంబాలు చేరిక





కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో వలసల పర్వం కొనసాగుతున్నది. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో సిఎస్ పురం మండలం పెదరాజుపాలెం గ్రామానికి చెందిన 19 కుటుంబాలు ,వెలిగండ్ల మండలం కొత్త కండ్రికకు చెందిన 17 కుటుంబాలు మంగళవారం వైసీపీ వీడి టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తఈ సందర్భంగా డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరి సభ ద్వారా తెలుస్తోందని అన్నారు. ఈ అరాచక పాలనకు అంతం పలుకుదామని భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారంటే ఏపి ప్రభుత్వ పరిపాలన ఏవిధంగా ఉందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. .ప్రజాగళం సభ భద్రతా వైఫల్యంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేసారు.దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన చిలకలూరి పేట బొప్పాడి ప్రజాగళం సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. లక్షలాదిమంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతమని ప్రశ్నించారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయాన్ని ఆపలేరని ధీమా వ్యక్తం చేసారు.పార్టీలో చేరిన వారిలో పెద రాజుపాలెంకు చెందిన దర్శి శేషయ్య, మాజీ జడ్పీటీసీ దర్శి నాగేశ్వరరావు, కె.నాగేశ్వరరావు, దనేంకుల చంద్రయ్య, వెంగయ్య, రాజు, ఆదినారాయణ, జేమ్స్, యేసయ్య, ఓబయ్య, కొత్త కండ్రిక నుండి సన్నె పాగు డేవిడ్, సునీత, యల మంద, ఆశీర్వాదం, బుజ్జి, విక్టోరియమ్మ, పుల్లయ్య, వెంకటరమణ, సుధాకర్, కొటేష్, పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు గుంటిమడుగు వెంకట్రామరాజు, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు ,దాసరి మల్లికార్జున, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులు ఎమ్ వెంకటరెడ్డి ,దొడ్డా వెంకట సుబ్బారెడ్డి ,చిలకల వెంకటేశ్వర్లురెడ్డి ,కె ఇంద్రభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోండి: బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్

బాపట్ల,మేజర్‌న్యూస్: కృష్ణాజిల్లా మచిలీపట్నంలో జర్నలిస్టులకు సంబంధించిన ప్రభుత్వం వద్ద అత్యంత గోప్యంగా ఉండవలసిన ఇళ్ల స్థలాలకు సంబంధించిన కాగితాలు చించి చెత్తబుట్టలో దర్శనం ఇవ్వటం చాలా బాధాకరం.ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించటం సిగ్గుచేటుజర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం జీవో ఇచ్చామని చెప్పి, కాలయాపన చేసి చివరికి చెత్తబుట్టలో దరఖాస్తు కాగితాలను చించి వేసిన సంఘటనకు బాధ్యులపై వెంటనే చర్య తీసుకోవాలని బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ డిమాండ్ చేస్తుంది.

## రమేష్ రెడ్డికి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: మేజర్ పంచాయతీ కర్లపాలెం విఆర్వో గా విధులు నిర్వహిస్తున్న రమేష్ రెడ్డి కి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా తసిల్దార్ నిర్మలానంద బాబా , డిప్యూటీ తహసీల్దార్ సలీమా లు పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో సీనియర్ అసిస్టెంట్ కర్రి శ్రీనివాసరావు, వి ఆర్ ఓ లు శివారెడ్డి, శివనాగరాజు, సుధాకరరెడ్డి ,పోతురాజు, సాంబయ్య, సుకన్య ,భవాని ,శ్యామ్ కుమార్ తదితరులు పదోన్నతి పొందిన రమేష్ రెడ్డి ని అభినందించారు.

## 13వ వార్డులో నాగార్జున రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి ఎన్నికల ప్రచారం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కేపి.నాగార్జునరెడ్డి గిద్దలూరు నియోజకవర్గం నుండి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపి.నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి, కేపి.నాగార్జునరెడ్డి అక్క పద్మావతి ప్రతి ఇంటింటికి తిరిగి కేపి.నాగార్జునరెడ్డికి మద్దతు తెలి యజేసి మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుకు వేసి వేయించి భారీ మెజార్టీతో ఎంపీ, ఎమ్మెల్యే అభ్య ర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి



బల్లికురవ, మేజర్‌న్యూస్: లారీ ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి మూడు గొర్రెలు చనిపోయిన ఘటన మండలంలోని వల్లాపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు మండల పరిధిలోని వల్లపల్లి గ్రామానికి చెందిన ఎంపరాల పున్నయ్య గొర్రెలు మేపుకొని జీవిస్తుంటాడు. రోజువారి విధుల్లో భాగంగా మంగళవారం గొర్రెలు పొలానికి తోలుకొని పోయి సాయంత్రం ఇంటికి తోలుకొని వస్తుండగా వల్లాపల్లి గ్రామం బస్ స్టాండ్ ఎదురుగా అద్దంకి వైపు నుంచి బల్లికురవ వైపు వస్తున్న లారీ ఒకసారిగా గొర్రెల మంద పైకి దూసుకు వచ్చింది. దీంతో పున్నయ్యను లారీ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మరో మూడు గొర్రెలు మృతిచెందగా మరికొన్ని గొర్రెలకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న గ్రామస్తులు ఘటన స్థలానికి చేరుకొని పున్నయ్యని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

# సొసైటీ స్థల ఆక్రమణ తొలగింపు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గత పది నెలల క్రితం మండల కేంద్రం భట్టిప్రోలు లోని అద్దేపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి సంబంధించిన గొడౌన్ ను అధికార పార్టీ నాయకులు ఆక్రమణకు గురి చేశారు.సొసైటీ కి సంబంధించిన సుమారు నాలుగు సెంట్లకు పైగా ఉన్న ఈ స్థలములో 1962లో స్థల దాతల సహకారంతో ఆనాటి రేపల్లె మార్కెట్ యార్డు ఆధ్వర్యంలో ప్రభుత్వ వ్యయంతో గోడౌన్ నిర్మించారు.ఆ గోడౌన్ ను గత కొన్ని ఏళ్ళ క్రితం నుండి శిథిలవస్తకు చేరుకోవడంతో సమీప వ్యక్తుల కన్ను పడింది.దీనిని ఎలాగైనా ఆక్రమించుకోవాలని అధికార పార్టీ నేతలను నమ్మించి స్థలాన్ని ఆక్రమించారు.దీంతో ఈ భూమి గోడౌను సొసైటీకి సంబంధించింది అనే కోణంలో పలుమార్లు పలు పత్రికల్లో వరుస కథనాలు వెలువడ్డా యి.స్పందించిన ఉన్నతాధికారులు ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసి ఆక్రమణ స్థలాన్ని స్వాధీన పరుచుకోవాలని సంబంధిత పి ఎ సి ఎస్ అధికారులను ఆదేశించారు. సొసైటీ అధికారులు కూడా ఆక్రమణదారులకు అండగా ఉండటంతో ఆక్రమిత స్థలంలో అక్రమ నిర్మాణాలు కూడా చేపట్టేందుకు సిద్ధపడ్డారు. ఆక్రమ ణపై కొందరు కోర్టు ను ఆశ్రయించారు. లోకాయుక్తలో పిటిషన్ దాఖలు చేయగా ఈ పిటేషన్ పై విచారించిన న్యాయమూర్తి సంబంధిత సహకార సంఘం అధికారులను కోర్టులో వివరణ కోరారు.దీనిపై న్యాయమూర్తి విచారణ అధికారిని నియమించారు.విచారణ అధికారిగా లోకాయుక్త డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారి పీ వీ సుబ్బారెడ్డి మంగళవారం సంబంధిత ఆక్రమణ స్థలాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ మోహన్ రెడ్డి,లోకాయుక్త కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ ఏ సాంబశివారెడ్డి, పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు,మండల సర్వేయర్ బి శ్రీనివాసరావు,వీఆర్వో పప్పల గ్రేస మ్మ,పిఎసిఎస్. సి ఈ వో వేములపల్లి శ్రీనివాస్, సొసైటీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## షుగరు, రక్తపోటు వ్యాధులపై అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ వైద్య కళాశాల ఒంగోలు యన్.ఎస్.ఎస్. విభాగ ఆధ్వర్యంలో ముంగమూరు డొంక నందు మెడికల్ విద్యార్థులు షుగరు, బి.పి, క్యాన్సర్, ఫ్లోరోసిస్ నివారణ గురించి అవగాహన కార్యక్రమం ఇంటింట తిరిగి సర్వే రూపములో చెప్పడం జరిగినది. ఈ సర్వేలో షుగరు వ్యాధి, బి.పి, ఎవరెవరికి ఉందో వాళ్లకు ఏరకమైన ఆహార పదర్థాలు తీసుకోవాలో, మందులు సరిగా వాడుతున్నారా లేదా, లక్షణాలు తగ్గాయో లేదో వీటి గురించి వివరాలు తెలుసుకున్నారు. బియ్యము, మైదా, పంచదారతో కూడిన పదార్థాలు తక్కువగా తీసుకోవాలని అదే విదంగా జింక్ ఫుడ్స్ సమోసాలు, నూనెతో చేసిన బజ్జిలు, బోండాలు ప్రాసెస్డ్ ఫుడ్స్ నుండి దూరంగా ఉండాలని జామకాయ, నారింజ పండు, దానిమ్మ, నేరేడు వంటి పండ్లు తీసుకోవాలని చెప్పడం జరిగినది. వీటితో పాటు పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు షుగరు, బి.పి. ఉన్నవారు రాగులు, సజ్జలు, జొన్నలు, వరిగెలు, కొర్రలు, అరికెల వంటి చిరుధాన్యాలు వాడాలని కరపత్ర రూపంలో ఇంటింటికి తిరిగి చెప్పడం జరిగినది. హౌస్ సర్జన్లు అందరికి బి.పి, కూడా నమోదు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్, యాన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి బి. తిరుమలరావు మాట్లాడుతూ డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు తీపి పదార్థాలు తక్కువ తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హిమబిందు, పోస్టు గ్రాడుయేట్స్ డాక్టర్ పి.విష్ణుప్రియ డాక్టర్ ప్రెస్సీ హర్షిత, డాక్టర్ వి.కిరణ్ కుమార్, డాక్టర్ అనిల్ ఫ్లోరోసిస్ అధికారి, డాక్టర్ అభిజిత్, డాక్టర్ మణికంఠ, డాక్టర్ వినోద్ ఆషా వర్కర్లు, హౌస్ సర్జన్లు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలన్నీ తెలుగుదేశం వైపే చూస్తున్నాయి: అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గ్రామాల్లోని ప్రజలందరూ తెలుగుదేశం బిజెపి జనసేన వైపు చూస్తున్నారని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. మండలంలోని గుళ్ల పల్లి గ్రామంలోని ఎస్టి సామాజిక వర్గానికి చెందిన వైసిపి నాయకులు కట్ట శివయ్య ఆధ్వర్యంలో 35 కుటుంబాలు మంగళవారం ఎమ్మెల్యే అనగాని సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారిని మోసం చేసింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మినేని వెంకటసుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాత ఏడుకొండలు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార్ స్వామి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, కేసన రామకృష్ణ గౌడ్, బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బట్టు సుధాకర్, మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వరరావు, ఎల్ గుడి వెంకయ్య, గొగినేని వసుధ, కందుల వెంకటేశ్వరరావు, ఎం ఆర్ కే మూర్తి, దివి శ్రీనివాసరావు, నాగుల తిరుపతిరావు, ఏనుగుల కోటేశ్వరరావు, వంగర చక్రవర్తి, మొన్న, మాచర్ల బ్రహ్మం బాబు, తాతా సీతయ్య, మోర్ల సీతారామయ్య, కాటూరి ఏడుకొండలు, షేక్ బాజీ, సొంటి కోటయ్య, బెల్లంకొండ శ్రీను, కాటూరి తిరుపతిరావు, ఆకురాతి సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల తొలి అడుగు నవశకానికి నాంది: కూరపాటి శ్రీను

- కంభంపాడులో పర్యటించిన గోరంట్ల
- నారాయణ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన టిడిపి నాయకులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గోరంట్ల రవి కుమార్ రాజకీయ తొలి అడుగు నవశకానికి నాంది అని, ఉన్నత విద్య వంతుడు, ప్రజా సేవకులు రవి కుమార్ అని ఆయన ఆధ్వర్యంలో దర్శి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను అన్నారు. మండలంలోని తూర్పు కంభంపాడులో ఇంచార్జ్ రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఒక సైనికుడి లాగా పనిచేయాలని సైకో జగన్ అవాలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియచేసి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసే వరకు పోరాటం చేద్దాం అని అన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమి లేదని ఎమ్మెల్యేలు, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు అవినీతిలో పోటీ పడ్డారని రవి కుమార్ అన్నారు. ప్రజా ధనాన్ని యాదేచ్చగా దుర్వినియోగం చేయటమే వైకాపా ఆ జండా గా పెట్టుకున్నారని అన్నారు. టిడిపి ప్రభుత్వం రావటం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయత పలకరిస్తూ యోగ క్షేమాలు గురుంచి అడిగి తెలుసుకున్నారు. ఎవ్వరికి ఎ సమస్య వచ్చిన ఇంటికి పెద్ద కొడుకు మాదిరిగా అండగా ఉంటాన్నారు. కార్యక్రమంకు ముందుగా నారాయణ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చాగంటి హనుమంత రావు, మానం నాగేశ్వరావు, చాగంటి రాంబాబు, వేముల సర్పంచ్ గజ్జెల సుబ్బారెడ్డి, బేత కోటి రెడ్డి, మాజీ జడ్‌పిటిసిలు పౌల్, నాగరాజు, గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షా కేంద్రాలు తనిఖీ



బల్లికురవ, మేజర్‌న్యూస్: పదోతరగతి పరీక్షలు సందర్భ ంగా బల్లికురవ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంబడిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిక్షా కేంద్రాలను మంగళవారం బాపట్ల జిల్లా సిఎస్ఇ అసిస్టెంట్ డైరెక్టర్ కె.రవీంద్రనాథ తనిఖీ చేశారు. ఈ క్రమంలో పరీక్షా కేంద్రాలలోని వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద అంబడిపూడి పరీక్షా కేంద్రం నందు ఉప్పుమాగు లూరు, కొనిదెన విద్యా ర్థులు దూర ప్రాంతం నుండి వస్తు న్నట్లు గుర్తించారు. దూర ప్రాంతాల నుండి విద్యార్థులు పరిక్షలకు హాజరవడం అసౌకర్యంగా ఉంటుంది కనుక వచ్చే విద్యా సంవత్సరంలో పరీక్షా కేంద్రాల ఏర్పాటును పునః పరిశీలించ వలసింది గా సూచించారు. ఈ పరిశీలనలో వారి వెంట బల్లికురవ మండల విద్యాశాఖా ధి కారి ఎం.సి.హెచ్.వస్రం నాయక్ పాల్గొన్నారు.

## జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం: బూచేపల్లి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం అని వైకాపా అభ్యర్థి మాజీ ఎమెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. బూచేపల్లిని పలువురు కలసి మద్దతు తెలిపారు. దర్శి పట్టణంలోని మొబైల్ అసోసియేషన్ తరుపున బూచేపల్లిని మర్యాద పూర్వకంగా కలిశారు. కురిచేడు మాజీ జడ్.పి.టి.సి వరికూటి వెంకటేశ్వర్లు బూచేపల్లి కలిశారు. అనంతరం ఆయనను సన్మానించారు.

# నేటి నుండి శ్రీగంగమ్మతల్లి దేవస్థానం విగ్రహప్రతిష్ఠ ఉత్సవాలు ప్రారంభం





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని డిజిపేట రహదారి కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రక్కన నూత నంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి దేవస్థానం నూతన విగ్రహప్రతిష్ఠ మహోత్సవాలు ఈనెల 20వ తేది బుధవారం నుండి 24 ఆదివారం వరకు అత్యంత వైభవంగా నిర్వహించ నున్నట్లు దేవస్థానం కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం దేవస్థానం యాగశాల అలంకరణ, మండపారాధన, గణపతిపూజ, హోమపూజలు మహానైవేద్యం, తీర్థప్రసాదాలు వితరణ సాయంత్రం అమ్మవారు యాగశాల ప్రవేశం గురువారం ఉదయం గణపతి హోమపూజలు, నైవేద్యం, తీర్థప్రసాదాలు వితరణ సాయంత్రం దేవతామూర్తుల జలాధివాసం మూడవరోజు శుక్రవారం పూజలు సాయంత్రం అమ్మవారి గ్రామోత్సవం, నాలుగవరోజు శనివారం వివిధ పూజలు అభిషేకాలు సాయంత్రం దేవతామూర్తుల పుష్పాదివాసం, ధాన్యాధివాసం, శయ్యాధివాసం నైవేద్యం సమర్పణ, తీర్థప్రసాదాలు వితరణ అదేవిధంగా చివరిరోజు ఆదివారం ఉదయం దేవతల వేదపఠనం, గణపతి పుణ్యాహవచన హోమపూజలు అనంతరం ఉదయం 8.22 ని.లకు శుభముహూర్త సమయాన గంగమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ సపరివార దేవతామూర్తుల విగ్రహప్రతిష్ఠ, శిఖర, కలిశ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా మేళతాళాలు వేదమంత్రాలమధ్య భక్తుల దేవీనామస్మరణతో నిర్వహించి అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని కావున భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి ప్రతిష్ఠ మహోత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

## శివ కోటేశ్వరరావును పరామర్శించిన మాగుంట రాఘవరెడ్డి



దొనకొండ, మేజర్‌న్యూస్: మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ నాగులపాటి శివ కోటేశ్వరరావు ఒంగోలు లోని ప్రకాష్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొన్న మాగుంట రాఘవరెడ్డి హాస్పి టల్‌కి వెళ్లి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఆయన వెంట దొనకొండ నాయకులు వెంకటనారాయణ, వల్లపునేనీ కేశవ, సుబ్బారావు, నాగ సుబ్బారెడ్డి, బసవయ్య తదితరులు ఉన్నారు.

## ఇంటూరి రాజేష్‌ను కలిసిన ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు టిడిపి,జనసేన,బిజెపి అసెంబ్లీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరారావు టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్‌ను కలిశారు. మంగళవారం పామూరు రోడ్డులోని రాజేష్‌కార్యలయానివెళ్లారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు లక్ష్యంగా ఉమ్మడిగా కృషి చేద్దామని కోరినట్లు సమాచారం. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య పలు అంశాలపై చర్చ వచ్చినట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీని కలిసిన బిజెపి నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఓవి రోడ్డులోగల కనుమర్లపూడి వెంకటేశ్వర్లు ఇంటిలో 16వ తేదీ అర్ధరాత్రి ఇంటిలో గల కుమారుడు శివరామకృష్ణను ఆయన భార్యను భయభ్రాంతులకు గురిచేసి , వారి పై అమానుషంగా దాడి చేసి నగదు దోచుకెళ్లిన వారిని గుర్తించి, దోషులకు



కటిన శిక్షలు పడేలాగున దర్యాప్తును వేగవంతంగా చేయాలని డిఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సమన్వయకర్త సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు, సహా సమన్వయకర్త జొన్నాదుల సురేష్ ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య ,పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు, ఉపాధ్యక్షులు మాల్యాద్రి ,నాయుడు సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య ,ఉన్నం భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి చుండి మురళీధర్ ,కోశాధికారి చిన్ని పాండురంగయ్య ,ఓ బి సి మోర్చా పట్టణ అధ్యక్షులు మాటూరి రమేష్ నాయుడు కార్యదర్శిగోడ్డటి బాలరాగవులు ఉన్నారు.

## గంగమ్మతల్లి ఉత్సవాలకు యస్ఐని ఆహ్వానించిన జడ్పిటిసి మేకల

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలోని డిజిపేట రహదారి కెజిబివి పాఠశాల సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీగంగమ్మతల్లి దేవస్థానం విగ్రహప్రతిష్ఠ మహోత్సవాల ఆహ్వానపత్రికను స్థానిక యస్ఐ ప్రేమ్ కుమార్‌కు జడ్పిటిసి మేకల శ్రీనివాసులుయాదవ్, పలువురు నిర్వాహకులు అందజేశారు. మంగళవారం స్థానిక పోలీసుస్టేషనులో యస్ఐని బుధవారం నుండి ఆదివారం వరకు విగ్రహప్రతిష్ట మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు అమ్మవారిని



దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని అదేవిధంగా అయిదురోజులపాటు జరిగే ఉత్సవాల సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సహకరించాలని యస్ఐను కోరారు. అదేవిధంగా పామూరు సిఐ రామానాయక్‌కు ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేకల శ్రీనివాసులుయాదవ్, ఇండ్ల బాలయ్య, మేడిబోయిన ఆటేలయ్య, షేక్ ఖాజా, తోట రమేష్, కె.శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## హోటల్లో ఆకస్మిక తనిఖీ

### - 8 గ్యాస్ సిలిండర్లు సీజ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు మంగళవారం ఒంగోలు నగరంలోని శివాలయం సెంటర్‌లో ఒక ఫ్రూట్ స్టాల్, ఒక హోటల్‌లో ఆకస్మిక తనిఖీ చేసి 8 డొమస్టిక్ ( ఇంట్లో వాడే సిలెండర్ )గ్యాస్ సిలెండర్‌లు సీజ్ చేసి 6ఎ కేస్ బుక్ చేయడం జరిగింది.



ఎవరైనా హోటల్స్‌లో గానీ ఎక్కడైనా గానీ డొమస్టిక్ సిలెండర్‌లు వాడితే కఠిన చర్య తీసుకోవడం జరుగు తుంది అని, వ్యాపార సంస్థలో కమర్షియల్ సిలెండర్‌లు మాత్రమే వాడుకోవాలి అని జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయ భాస్కర్ సూచిం చారు. నగరంలోని అన్ని గ్యాస్ ఏజెన్సీల వారు ఎన్ని కమర్షియల్ కనెక్షన్లు కావాలన్నా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ కమర్షియల్ సిలిండర్ పైన సబ్సిడీ ఉండదు. హోటల్స్ గాని తినుబండారాల దుకాణాలు గానీ బజ్జీ పాన్ పూరి బండ్లు గాని చికెన్ సెంటర్లు గానీ వెల్డింగ్ సెంటర్లు గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ గృహ అవసర సిలిండర్లు వాడుకోవటం సహించం. తీవ్రమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంట ఒంగోలు ఫుడ్ ఇన్స్పెక్టర్ పూతకోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రైజ్‌లో ముగిసిన వర్క్‌షాప్

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలో రైజ్ కృష్ణ సాయి గాంధీ గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్ నందు ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం సిఎస్ఇ విభాగానికి చెందిన విద్యార్థులకు గత ఐదు రోజులుగా వర్క్ షాప్‌ను నిర్వహించినట్లు కళాశాలల కరెస్పాండెంట్ శ్రీ శిద్దా హనుమంత రావు తెలియచేశారు. కార్యక్రమంలో ప్రధానంగా ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం చదువుచున్న విద్యార్థులకు 'పవర్ బిఐ' అను అంశంపై వర్కుషాప్‌ను నిర్వహించారు. పవర్ బిఐ డేటాఫ్లో, పవర్ బిఐ డేటాసెట్,



పవర్ బిఐ డేటామార్ట్, పవర్ బిఐ డేటాహబ్ వంటి టూల్స్‌లో శిక్షణ ఇవ్వడం జరిగింది. దీని ఆధారంగా అనేక ప్రముఖ సంస్థలలో సమాచార విశ్లేషణ వేగవంతముగా చేయవచ్చును, తద్వారా సంస్థ కార్యక్రమాల పర్యవేక్షణ సులభతరం అవుతుందని, అంతే కాకుండా "పవర్ బిఐ డెస్క్టాప్", "పవర్ బిఐ సర్వీసెస్"గా పిలువబడే క్లౌడ్ -ఆధారిత బిఐ



(బిజినెస్ ఇంటెలిజెన్స్) సేవలను అందిస్తుంది. ఇది డేటా తయారీ, డేటా మైనింగ్, ఇంటరాక్టివ్ డాష్ బోర్డతో సహా డేటా వేర్ హౌస్ సామర్థ్యాలను అందిస్తుందని, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ బి.ఓబులేశ్, (నరేష్ టెక్నాలజీ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ఎన్‌టి అండ్ సిఎస్ టీం సభ్యులు) తెలియచేశారు. గౌరవ చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నారు మాట్లాడుతూ ఇలాంటి వర్కుషాపుల్లో విద్యార్థులు పాల్గొని వారిచ్చే శిక్షణ ద్వారా ఎన్నో ముఖ్య విషయాలను నేర్చుకొని అభివృద్ధి చెందాలన్నారు. నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. శిక్షణ ఇచ్చిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, సిఎస్ఇ విభాగాధిపతి ప్రొఫెసర్ ఐజాక్ పాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాగుంట రాఘవరెడ్డిని కలిసిన నాగ సుబ్బారెడ్డి

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని నరసింహనాయునీపాలెం గ్రామానికి చెందిన దొనకొండ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శృంగారపు నాగ సుబ్బారెడ్డి మంగళవారం మాగుంట రాఘవరెడ్డిని



మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలియ జేశారు మాగుంట రాఘవరెడ్డి దొనకొండ మండలం లో పార్టీ పటిష్టత గురించి అడిగి తెలుసుకుని రాబోయే ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేసి ఒంగోలు పార్లమెంట్‌లో దర్శి నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరవేయాలని తెలిపారు.

## మాజీ వైస్ ఎంపీపీని పరామర్శించిన బుర్రా మధుసూదన్ యాదవ్

గుడ్లూరు,మేజర్‌న్యూస్: మండలం బసిరెడ్డి పాలెం మాజీ వైస్ ఎంపీపీ మార్తాల రమణా రెడ్డిని కందుకూరు నియోజకవర్గ వైయస్సార్ సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ పరామర్శించి యోగక్షేమాలను విచారించారు.



తెట్టు రోడ్డు వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న రమణా రెడ్డికి మనోధైర్యం చెప్పి నీకు అన్ని విధాలుగా నేను, వైయస్సార్ కుటుంబ సభ్యులం అందరం అండగా ఉంటాం అని భరోసా కల్పించారు. ఈసం దర్భంగా మార్తాల రమణా రెడ్డి కుటుంబ సభ్యులను కూడా కలుసుకున్నారు. గుడ్లూరు మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు అందరూ హాజరయ్యారు.

## గ్రామాలలో ప్రశాంత వాతావరణం అవసరం

### గ్రామాలలో సాయుధ బలగాలతో కవాతు

అద్దంకి, మేజర్ న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరపటమే లక్ష్యంగా సాయుధ బలగాలతో కవాతు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ గోకుల్ జిందాల్ ఆదేశాల మేరకు అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని కలవకూరు రెడ్డిపాలెం ధర్మవరం గ్రామాలలో పట్టణ సిఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు స్థానిక పోలీసు అధికారులు సిబ్బంది కలిసి కవాతు నిర్వహించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కొరకు ప్రజలకు మేమున్నామనే భరోసా ఇచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిఐ కృష్ణయ్య వెల్లడించారు. ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును నిర్భయంగా ఎవరి ప్రలోభాలకు లోను కాకుండా వినియోగించుకొనుటకు



తాము ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటామని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని, ప్రతి పౌరుడు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు.

## పశ్చిమ ప్రకాశంలో నీటి సమస్యని పరిష్కరించాలి

### బీజేపీ నాయకుడు డాక్టర్ ఏలూరి

మార్కాపురం, మేజర్‌న్యూస్: మానవాళికి జీవనాధారం నీరు, ప్రజల మనుగడకు ఇది చాలా ముఖ్యమైంది.. కానీ పశ్చిమ ప్రకాశం జిల్లాలో నీరు లేక ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి.. గత కొద్ది రోజులుగా ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యపై స్పందించారు ఏలూరి.. వేసవి మొదలైన 20 రోజులకే పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో తీవ్ర నీటి కొరత ఏర్పడిందని.. దీంతో మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం, కనిగిరి ప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పశువులకు కూడా నీరు లేకపోవడంతో దూరప్రాంతాలకు తీసుకొని వెళుతున్నారని వ్యాఖ్యానించారు. నీటి కొరత తీర్చడంలో ప్రభుత్వం కూడా విఫల మైందన్నారు.. సమస్యను అధిగమించడానికి మొక్కుబడిగా ట్యాంకర్లతో నీటిని తోలుతున్నారని.. అయితే అవి సరిపోక ప్రజలు అల్లాడిపోతున్నారని గుర్తుచేశారు. పైగా పాత పైపులైన్ల వ్యవస్థ, లీకేజీలు, సర్వీసు రిజర్వాయర్ల ఓవర్ ఫ్లో, ఇంటి ముందు రహదారులు పైపులు పెట్టి కడగటం, పబ్లిక్ నల్లాలకు ట్యాప్‌లు లేకపోవడం తదితర కారణాలతో ఎక్కువ వృథాగా పోతోందని చెప్పారు. తక్షణమే నీటి సమస్యను పరిష్కరించాలని లేదంటే ఖాళీ బిందెలతో వచ్చి ప్రభుత్వ కార్యాలయాల వద్ద ధర్నా చేయాల్సి ఉంటుందని రామచంద్రారెడ్డి హెచ్చరించారు. కాగా ఇటీవలే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం నీటి సమస్యని ఎందుకు పరిష్కరించలేకపోయిందని ప్రశ్నించారు.. వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా ఏర్పాటు చేస్తున్న నీటి శుద్ధి ప్రాజెక్టుని పూర్తి చేసి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదన్నారు.. ఈ ప్రాజెక్టుని నిర్లక్ష్యం చేయడం వల్లే సమస్య జటిలం అయిందని పేర్కొన్నారు. పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్న చందంగా.. పేరుకు వెలిగొండ ప్రాజెక్టుని ప్రారంభించినా.. అందులో నుంచి చుక్క నీటిని కూడా ఒడిసిపట్టే అవకాశం లేకుండా పోయిందన్నారు.. దీనికి కారణం నిర్వాసితులకు పరిహారం ఇవ్వకపోవడమే అని స్పష్టం చేశారు.. వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్అండ్ఆర్ ప్యాకేజ్ ఇచ్చినట్లయితే తాగునీటి సమస్య వచ్చేదే కాదన్నారు.. ఇకనైనా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు నీటి సరఫరా చేయాలని కోరారు డాక్టర్ ఏలూరి.





## ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా...

### 'శుభోదయం అద్దంకి' కార్యక్రమంలో హనిమిరెడ్డి

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వైకాపా అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమి రెడ్డి అన్నారు. అద్దంకి పట్టణంలోని 11వ వార్డులో మంగళవారం ఉదయం జరిగిన శుభోదయం అద్దంకి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి వార్డులో పర్యటిస్తూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దంకి ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పట్టణ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా ఏ సమయంలోనైనా తన దృష్టికి తీసుకురావచ్చు అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తాను అద్దంకి నియోజకవర్గం నుంచి వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అందరి మద్దతు తనకు తెలపాలని కోరారు. తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అద్దంకిని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ సందర్భంగా వార్డుకు వచ్చిన ఇన్చార్జిను స్థానిక నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ హోదాలలోని నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు ఉన్నారు.

## టిడిపి విజయంలో భాగస్వాములమవుదాం

### -మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు

చీరాల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ విజయంతో మనమందరం భాగస్వాములం అవుధామని మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు వస్త్ర వ్యాపారులను కోరారు. స్థానిక గాంధీ మార్కెట్‌లోని వస్త్ర వ్యాపారులతో మంగళవారం టిడిపి నియోజకవర్గ నాయకులతో కలిసి డాక్టర్ పాలేటి



రామారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ పాలేటి రామారావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని పాలన అనుభవం ఉన్న నాయకుడు నారా చంద్రబాబునాయుడును మనం సీఎంగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లాత్ మార్కెట్ అధ్యక్షుడు వేముల చంద్రశేఖర్, మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరామ్ వేణుగోపాల్, పువ్వాడ రామకృష్ణ, శవనం నాగేశ్వరరెడ్డి, కామినేని రామకృష్ణ, ఆసాది అంజిరెడ్డి, బొమ్మిడి నాగరాజు, అరవపల్లి కుమార్, తడవర్తి చంద్ర, శంకరశెట్టి నాగేశ్వర రావు, మామిడాల శ్రీనివాసరావు తదితర టిడిపి, జనసేన, బీజేపీ నాయకులున్నారు.

## వెన్నా హనుమారెడ్డితో కోట్ల సుబ్బారెడ్డి భేటీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర వైసిపి సెక్రెటరీ, యర్రగొండపాలెం నియోజక వర్గ పార్టీ పరిశీలకులు వెన్నా హనుమా రెడ్డి తో మంగళ వారం త్రిపురాంతకం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కోట్ల సుబ్బా రెడ్డి మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నియోజక వర్గంలో పార్టీ పరిస్థితి పై వెన్నా కోట్లను అడిగి తెలుసుకున్నారు. జిల్లాల్లో వైసిపికి పట్టుకొమ్మగా వున్న నియోజక వర్గాలలో వై పాలెం ప్రథమ స్థానంలో వుందని, కావున ఆ స్థానాన్ని అలాగే కొనసాగించాలని వెన్నా అన్నారు. గత ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ వచ్చే విధంగా కష్టపడి పనిచేసి ఎమ్మెల్యే అభ్యర్థి చంద్ర శేఖర్, ఎంపి అభ్యర్థి భాస్కర్ రెడ్డి లను గెలిపించాలని వెన్నా అన్నారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి లాంటి గొప్ప వ్యక్తి మనకు ఎంపి గా పోటీచేయడం మన అదృష్టంగా భావించాలని అన్నారు.ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేసిన నాయకులకు,కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత, గుర్తింపు లభిస్తుందని వైసిపి రాష్ట్ర కార్యదర్శి, నియోజక వర్గ పార్టీ పరిశీలకులు వెన్నా హనుమా రెడ్డి భరోసా ఇచ్చారు.



## సజ్జలను కలిసిన డాక్టర్ షంషేర్ అలీ భేగ్

మార్కాపురం, మేజర్ న్యూస్: రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలను చేపట్టిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని మంగళవారం సాయంత్రం తాడేపల్లి లోని వారి కార్యాలయంలో డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు.ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీ ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అట్టడుగు వర్గాలు, ప్రత్యేకించి మైనారిటీల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న తదితర అంశాల గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని వెళ్లి ప్రచారం చేయాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నూతన చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ భేగ్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ షంషీర్ అలీ భేగ్ వెంట ఆయన తనయుడు ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ మీర్జా మసూద్ అహమ్మద్ కూడా పాల్గొన్నారు.



## వైసీపీ అభ్యర్థులను గెలిపించుకుందాం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: అసెంబ్లీ మరియు పార్లమెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మనమందరం కలిసి గెలిపించుకుందామని నాయకులు ప్రజలను కోరారు. స్థానిక చీరాలనగర్(పాత చీరాల) పంచాయితీ పరిధిలోని 125వ నెంబర్ బూత్ పరిధిలో నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబుకు మరియు బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్‌బాబుకు మనందరీ ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. ఈ కార్య క్రమంలో ఆసాది అంకాలరెడ్డి, బక్కా అద్దంకిరెడ్డి, వడ్లమూడి ఆదినారాయణ, బక్కా శివనాగులరెడ్డి, ఆసాది మహేశ్వరరెడ్డి, బక్కా మణికంఠరెడ్డి, దేవు రాజారెడ్డి, ఆసాది సుబ్బరామిరెడ్డి, అక్కల ఆంజనేయుల రెడ్డి, ఆసాది సుబ్బారెడ్డి, వేములపల్లి నరేంద్ర, పులుగు నరసింహారెడ్డి, ఆసాది తిమ్మారెడ్డి తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## వాలంటరీల వ్యవస్థపై ప్రత్యేక దృష్టి

చీరాల, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో వాలంటరీల వ్యవస్థ పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రిఫామ్స్ పార్టీ ఆఫ్ ఇండియా నియోజకవర్గ ఇంచార్జి తన్నీరు విజయ్ సూచించారు. సార్వత్రిక ఎన్నికల విభాగంలో భాగంగా మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల అధికారులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తన్నీరు విజయ్ మాట్లాడుతూ చూచిన ఓటుకు నోటు నివారణ, వాలెంటరీల వ్యవస్థపై ప్రత్యేక దృష్టి అనే అంశాలపై అధికారు లకు అవగాహన కల్పించారు. అనంతరం నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల విధుల నుంచి వాలెంటరీల వ్యవస్థను నిషేధించిన ఉత్తర్వుల నకలు కాపీలను అందజేశారు.



## కాంగ్రెస్‌లో చేరిన వైసీపీ ఎమ్మెల్యే ఆర్థర్

విజయవాడ : ఎమ్మెల్యే ఆర్థర్ చేరిక కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నానాటికీ పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మంగళవారం షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆర్థర్ చేరిక కాంగ్రెస్ కు కొత్త బలాన్ని అందిస్తుందని షర్మిల చెప్పారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో ఆర్థర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఆర్థర్ చేరికపై షర్మిల సోషల్ మీడియా వేదికగా స్పందించారు. కాంగ్రెస్ తరపున నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ ను మన స్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నాను.ఆయన రాజకీయ అనుభవం, ప్రజాసేవ చేయాలనే తపన కాంగ్రెస్ పార్టీకి కొత్త బలాన్ని అందిస్తాయనడంలో సందేహం లేదు.మరింత శక్తితో కాంగ్రెస్ పార్టీ అద్భుతంగా పుంజుకుంటోంది అనే నిజాన్ని ఈ చేరిక నిరూపిస్తోందని షర్మిల ట్వీట్ చేశారు.

## గ్రంథాలయ సభ్యత నమోదు పెంచాలి

చీరాల, మేజర్ న్యూస్: గ్రంథాలయంలో సభ్యత్వ నమోదును పెంచాలని జిల్లా గ్రంథాలయ అధికారిణి కాసు ఆదిలక్ష్మి గ్రంథపాలకురాలు డి ధనమ్మకు సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా మంగళ వారం స్థానిక గ్రంథాలయాన్ని కాసు ఆదిలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, గ్రంథపాలకురాలు డి ధనమ్మకు పలు సూచనలు, సలహాలు అందజేశారు.



## గ్రామాల్లో కేంద్ర బలగాలు కవాతు



బల్లికురవ, మేజర్‌న్యూస్: త్వరలో జరగబోయే అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని బల్లికురవ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం కేంద్ర బలగాలతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. మండలం లోని కొప్పెరపాడు, కూకట్లపల్లి, గొర్రెపాడు గ్రామాలలో సీఐ నరసింహారావు, ఎస్సై నాగ శివారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని వారు కోరారు.

## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఫిజియోథెరపీ సేవలు సద్వినియోగంచేసుకోవాలి

### –జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి, సహిత విద్య ఇంచార్జి కోఆర్డినేటర్ రమేష్.

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని ఎన్.యస్.పి.కాలనీలో ఉన్న భవిత కేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహించే ఫిజియోథెరపీ సేవలు సమగ్రశిక్ష



ద్వారా ఉచితంగా అందచేయబడునని, మండలంలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఈ ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి మరియు సహిత విద్య ఇంచార్జి కో–ఆర్డినేటర్ యం.రమేష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక భవితా కేంద్రాన్ని మరియు ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డ్స్ పరిశీలించి, తరల్ పరీక్షలకు 3,4 మరియు 5వ తరగతుల విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాదికారి–2 శివాజీ, ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్‌పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో హెల్ప్‌లైన్ 24 గంటలు అందుబాటులో...

### – సంతనూతలపాడు ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సాధారణ ఎన్నికలు–2024, సంతనూతలపాడు ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయం (చీమకుర్తి నూతన మున్సిపల్ ఆఫీసు)లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయటం జరిగిందని, కనుక ఏదైనా




పిర్యాదులు ఉంటే హెల్ప్‌లైన్ నంబర్లుకు పిర్యాదు చేయవచ్చునని,

– హెల్ప్ లైన్ నంబర్లు....

ల్యాండ్ లైన్ నంబరు......08592273100

మొబైల్ నంబరు......... 6305621139.

ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు గల హెల్ప్‌లైన్ 24 గంటలు పనిచేయునని సంతనూతలపాడు ఎస్సీ అసెంబ్లీ నియోజవకర్గ రిటర్నింగ్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## కేజీబివిలో దరఖాస్తులకు ఆహ్వానం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్లూరులోని కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయంలో 2024-2025 విద్యా సంవత్సరానికి సంబందించి 6వ తరగతిలో 40 సీట్లు, 7వ తరగతిలో 1 సీటు, 9వ తరగతిలో 1 సీటు, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో బైపిసి గ్రూపులో 40 సీట్లుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి.సుజిత తెలిపారు. ఈనెల 13వ తేది నుండి ఏప్రిల్ 11వ తేది వరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9515838862, 9515322063 మొబైల్ నంబర్లను సంప్రదించాలని ఆమె కోరారు.

# అర్హులకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

## అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డిదే : అన్నా కృష్ణ చైతన్య





పొదిలి,మేజర్ న్యూస్ : అర్హులకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేనని గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య అన్నారు. మంగళవారం స్థానిక 6వ వార్డులో ఎన్నికల ప్రచారం సాగించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి రానున్న ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు తన తండ్రి అన్నా వెంకట రాంబాబును గెలిపించాలని కోరారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎం గా మరోమారు జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి వచ్చిన కృష్ణ చైతన్యకు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు.. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కృష్ణ చైతన్యకు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, కేవీ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కోవెలకుంట నరసింహారావు, మాజీ జెడ్పిటిసి సాయిరాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీను, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాషా,ఆర్యవైశ్య నాయకులు తతా సత్యనారాయణ, మాదాలవారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళఈశ్వర్ రెడ్డి, రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి



ఎర్రం వెంకటరెడ్డి,మాజీ అధ్యక్షులు కొత్తపులి బ్రహ్మారెడ్డి, రాములవీడు శ్రీనివాసరెడ్డి,కొత్తూరు శీను, వైకాపా ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, సర్పంచులు అంబవరపు నారాయణరెడ్డి, రెడ్డిబోయిన సుబ్బయ్య, ఆవుల వెంకట సుబ్బారెడ్డి, ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్ ,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ బాషా, షేక్ మస్తాన్ వలీ, మాజీ వార్డు సభ్యులు చోటా ఖాసిం, ఆవుల చంద్రశేఖర్ రెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం ఫిరోజ్ ,మాజీ ఎంపీటీసీ షేక్ గౌసియా బేగం, షేక్ నాయబ్ రసూల్, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు, నగర పంచాయతీ అధికార ప్రతినిధి కోగర వెంకట్రావు ,గుంటూరి పిచ్చిరెడ్డి, దోర్నాల వరలక్ష్మి , మైనార్టీ నాయకులు రోటి యస్థాని, మందలపు శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా సుకూర్, ముక్కు శ్రీనివాసరెడ్డి, తాతిరెడ్డి చలమారెడ్డి, కలశం అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీలో చేరిన 35 కుటుంబాలు

### - కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని నక్కబొక్కలపాడు, కొప్పెరపాలెం పంచాయతీలలో టీడీపీకి చెందిన 35 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. బల్లికురవ మండల వైసిపి కన్వీనర్ ముద్దపాటి చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో మంగళవారం అద్దంకి పార్టీ కార్యాలయంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ



పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జీవిస్తున్నారన్నారు. కుల,మత,పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా సంక్షేమ పథకాల లబ్ధిని అందిస్తున్నారన్నారు. సీఎం జగన్ సంక్షేమ పాలనను మెచ్చి పలువురు వైఎస్సార్ సీపీలోకి చేరేందుకు వస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాదరణ చూసి,ఆయనను ఒంటరిగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ప్రజల ముందుకు వస్తున్నాయన్నారు. మత, కుల అజెండాలతో ప్రజలను ఏమార్చేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఐదేళ్లు కొనసాగిన సంక్షేమ పాలన కలకాలం కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతల అంజలి శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి, మంచాల శ్రీనివాస రెడ్డి, మద్దినేని అశోక్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవికాలంలో పశువుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: వేసవికాలంను దృష్టిలో ఉంచుకోని పశుపోషకులు పశువుల పట్ల జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య అధికారిని డాక్టర్ బేబీ రాణి కోరారు. మండలంలోని పేర్నమిట్ట గ్రామంలో



మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు పోషకలకు సమ్మర్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. విపరీతమైన ఎండలు పెరుగుట వలన పశువులు తట్టుకోలేవని నీడ ప్రాంతంలో ఉంచి తగిన విధముగా పశువుల మేత వేసుకుంటూ నీటిని కనీసం నాలుగైదు దఫాలైన త్రాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పాకల చిరంజీవి, పశు పోషకాలు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనల మేరకు నడుచుకోవాలి

కొండపి, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రవర్తన నియామవాళి అమలులో వున్నందున, రాజకీయ నాయకులు నిబంధనల మేరకు నడుచు కోవాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆరవ కుమార్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్వో, ఏ.ఈఆర్వో బీ.కిరణ్ కుమార్‌తో కలిసి రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనుమతి లేకుండా రాజకీయ పార్టీలకు చెందిన ఎటువంటి ప్రదర్శనలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. కార్యక్రమంలో భాగంగా కొండపి తహసీల్దార్ కార్యలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిన్నట్లు ఏ.ఈ. ఆర్వో బీ.కిరణ్ కుమార్ చెప్పారు. ఏవైన అభ్యంతరాలుంటే, ఏవైన సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే తెలియజేయాలనీ కోరారు. ఈ కేంద్రం 24/7 అందుబాటులో ఉంటుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 9032319379, ల్యాండ్ లైన్ నెంబర్ 08598 294717 కాల్ చేయాలని కోరారు.

# 'ప్రజాగళం' సభలో భద్రతా వైఫల్యం

**బాధ్యులపై పోలీసు ఉన్నతాధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ డిమాండ్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన చిలకలూరి పేట బొప్పాడి 'ప్రజా గళం' సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని మాజీ శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ డిమాండ్ చేశారు. మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా పోలీసు తీరును ఎండగట్టారు. లక్షలాది మంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం విడ్డూరంగా ఉందన్నారు. మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులంతా పాల్గొన్ని సభను విజయవంతం చేశారు. అయితే ట్రాఫిక్ జామ్ వల్ల వేలాదిమంది సభకు రాలేకపోయారు. ప్రధానమంత్రి ఈ సభ ద్వారా ఒకటి స్పష్టం చేశారు. ఏపీ ప్రజల కష్టాలు తనకు తెలుసని, వచ్చే ఐదేళ్లు ఎంతో కీలకమైనవని ఆయన చెప్పారు.ఏపీ ప్రజలకు అండగా ఉంటాననారు. 5సంవత్సరాల జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, అవినీతి, దోపిడీలో అధికార వైసీపీ నేతలు పోటీ పడ్డారని సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశారన్నారు.

ఆరోగ్యశ్రీ సహా అనేక పథకాలకు కేంద్రం నిధులిస్తున్నా ఏపీ ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటూ అంతా తామే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటోందని ప్రధాని చెప్పింది నూటికి నూరుపాళ్లు నిజమని తెలిపారు. లక్షలాదిమంది ప్రజలు హాజరైన సభకు పోలీసులు ఇచ్చే భద్రత ఇదేనా...? అని ప్రశ్నించారు. ప్రధాని భద్రత, జనం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పోలీస్ బాస్‌లు ఎందుకు పట్టించుకోలేదో చీఫ్ ఎలక్షన్ కమిషన్ సమగ్ర విచారణ చేయాలని కోరారు. జగన్ రెడ్డి ప్రభుత్వంతో పాటు అందులో పనిచేస్తున్న కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగానే సభకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు సభను బ్రహ్మాండంగా విజయవంతం చేశారని దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు.

# ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాలి






**ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పక్కాగా అమలు పరచాలి**

**జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులకు ఆదేశం**

కొండేపి, మేజర్‌న్యూస్ : భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకొని తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను బాధ్యతతో నిర్వర్తించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్, అధికారులను ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా మంగళవారం కొండపి ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో కొండపి నియోజకవర్గ పరిధిలోని నోడల్ ఆఫీసర్స్, ఎంసిసి, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీమ్స్‌కు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను నోడల్ ఆఫీసర్స్, ఎంసిసి, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీమ్స్ పూర్తిగా అవగాహన చేసుకొని తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను బాధ్యతతో నిర్వర్తించాల్సి వుంటుందన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయడం, అభ్యర్థుల ఖర్చు వివరాలు నమోదు చేయడం చాలా కీలకమైన అంశాలుగా పేర్కొన్నారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రశాంతంగా పోలింగ్‌ను నిర్వహించడంలో పోలింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని కూడా అబ్జర్వర్లు నిశితంగా పరిశీలిస్తారని, ఎన్నికల సిబ్బంది అందరూ తమ విధులు, బాధ్యతలను తెలుసుకొని ప్రత్యేక శ్రద్ధతో విధులు నిర్వహిస్తే ఎన్నికల ప్రక్రియ చాలా సులభతరం అవుతుందని సూచించారు. ఎన్నికల నిర్వహణ కోసం నియమింపబడిన నోడల్ ఆఫీసర్స్, ఎంసిసి, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీమ్స్ ఎన్నికల విధులపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఓటర్లను ప్రభావితం చేసే అంశాలను నిరోధించడానికి పనిచేస్తున్న నోడల్ ఏజెన్సీలు కచ్చితంగా ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పని చేయాల్సి వుంటుందన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు అర్థం చేసుకొని ఎన్ని కల విధుల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘానికి పంపవలసిన నివేదికలను నిర్ణీత సమయంలో ముఖ్య ఎన్నికల నిర్వహణ అధికారి కార్యాలయానికి పంపించడంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల నిర్వహణ పై రూపొందించిన సీ విజిల్ యాప్, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్‌లపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కల్గివుండాలని జిల్లా కలెక్టర్ మరో సారి స్పష్టం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు గురించి సీ విజిల్, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ లపై మాస్టర్ ట్రైనర్స్ జిల్లా ఆడిట్ అధికారి శంకర నారాయణ రెడ్డి, ఉపాధి కల్పన అధికారి భరద్వాజ్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కొండపి ఏఆర్ఓ కుమార్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ విశ్వేశ్వర రావు, కొండపి నియోజక వర్గ పరిధిలోని నోడల్ ఆఫీసర్స్, ఎంసిసి, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీమ్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

**ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కల్పించాలి**

**పోలీస్ నోడల్ అధికారులతో జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి**





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమలు, పాటించాల్సిన నియమాలు, ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలపై జిల్లాలోని నియోజకవర్గాల పోలీస్ నోడల్ అధికారులు పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి మంగళ వారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ఎన్నికల ప్రక్రియలో నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుండి నామినేషన్ దాఖలు దశ నుంచి ఎన్నికల ఫలితాల ప్రకటన వరకు పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ క్రమశిక్షణకు లోబడి పని చేయాలని, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసు కుంటూ స్వేచ్ఛాయుత, పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, డిఎస్పీ, సిఐ,ఎస్సైలు గ్రామ సందర్శన చెయ్యాలని, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కల్పించాలని, గ్రామాల్లో అశాంతి, ఎలాంటి అల్లర్లు, గొడవలు ఉత్పన్నం కాకుండా ప్రణాళికబద్ధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ సెక్టార్ పోలీస్ ఆఫీసర్ వారి పరిధిలోని గ్రామాలు, పోలింగ్ స్టేషన్ల సందర్శించాలని, అక్కడ చేపట్టవలసిన భద్రతా చర్యలు, గత ఎన్నికలలో జరిగిన వర్గ విభేదాలు, రాజకీయ గొడవలు, ప్రస్తుత స్థితిగతులు సమీక్షించిపై అధికారులకు తెలియజేయాలన్నారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేలా జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 చెక్ పోస్టుల వద్ద వాహానాలతనిఖీ ముమ్మరం చెయ్యాలని, 24 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు క్షేత్రస్థాయిలో పటిష్టంగా పర్యవేక్షణ చేయాలని, సీజ్ చేసిన నగదు, నగలు, వస్తువులు, మద్యం వగైరా వివరాలను ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ యాప్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి నోడల్ ఆఫీసర్స్‌కు తెలియజేయాలని, సి-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు తక్షణమే ప్రతిస్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఎస్పీ (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, డిఎస్పీలు కిషోర్ బాబు, రామరాజు, అశోక్ వర్ధన్, సిహెచ్ శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఎలక్షన్ సెల్ సిఐ వి.సూర్య నారాయణ, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతికి గుంటుపల్లి కృషి ఎనలేనిది

**టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర**



కనిగిరి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందారు. కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్లో సాయంత్రం నాయి బ్రాహ్మణ మరియు బిసి సంఘాలతో పాటు టిడిపి శ్రేణులు గుంటుపల్లి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ క్రమశిక్షణ సంఘం జాతీయసభ్యులుగా, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేసిన సమయంలో టిడిపి, బీసీ, నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి చేసిన కృషి ఎనలేనిది అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, యూత్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు చింతలపూడి తిరుపాలు, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు కనిగిరి మనోహర్ రావు, పతకమూరి నారాయణ, రాచర్ల వెంకటనారాయణ, ఈదర రవికుమార్, చింతలపూడి వాసుదేవరావు, దేనంకొండ కాశయ్య, ఈదర శ్రీనివాసులు, చెరుకూరి కాశయ్య, రాజమహేంద్రవరపు మురళి, గుడిపాటి శ్రీను, ఈదర వెంకటేశ్వర్లు, పసుపులేటి నారాయణ, బీసీ సంఘాల నాయకులు పల్లా మాలకొండయ్య, షేక్ బారాయి మామ్, ఈర్ల విజయరామరాజు, పెన్నా వెంకటేశ్వర్లు, డి.శివకాశయ్య, హరికృష్ణ, గడ్డి నరసింహులు, పండు, టిడిపి నాయకులు గుంటుపల్లి దశరథ రామయ్య, కూడలి దశరథ, వాజిదా బేగం, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలోకి మేళం శ్రీనివాసరావు

**నాదెండ్ల మనోహర్ సమక్షంలో జనసేనలోకి చేరిక**



ఒంగోలు, మేజర్‌న్యూస్: వైసిపి జిల్లా నేత, ఆంధ్రప్రదేశ్ దళిత జనసేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేళం శ్రీనివాసరావు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వైసిపికి రాజీనామా చేసి అనుచరులతో మంగళవారం తెనాలిలోని జనసేన పార్టీ పిఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో జనసేనలోకి చేరారు. మేళం శ్రీనివాసరావు అనుచరులు డి. బాబ్జి, టి. రవికుమార్, యం. రమేష్, యల్. చంద్రవాస్ మరి కొంతమంది పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.